మన
# నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.mananationalistvoice.com epaper.mananationalistvoice.com

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 108 | 14 శనివారం,మార్చి 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం

రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

# అసోంలో రూ.4,500 కోట్ల విలువైన ప్రాజెక్టులు



## •శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మోడీ
## •కామాఖ్య-చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం

**గువాహటి,మార్చి13నేషనలిస్ట్ వాయిస్**

అస్సాం అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారంనాడు ఆ రాష్ట్రంలో పర్యటించారు. రూ.4,500 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడంతో పాటు శంకుస్థాపనలు చేశారు. షెడ్యూల్ ప్రకారం కోకరార్ఝార్‌లోని బహిరంగ సభలో మోదీ ప్రసంగించాల్సి ఉన్నప్పటికీ వాతావరణ ప్రతికూలత కారణంగా వేదిక వద్దకు చేరుకోలేకపోయారు. దీంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. అస్సాం అభివృద్ధికి రూ.4,500 కోట్లతో పలు పనులు ప్రారంభించామని, ఇందులో రూ.1,100 కోట్లు బోడోలాండ్ ప్రాంతంలోని రోడ్ల కోసం ఖర్చు చేయనున్నామని చెప్పారు. అస్సాం మేళా ఇనీషియేటివ్ మూడో దశలో అస్సాంలో రోడ్ల అనుసంధానం మరింత పటిష్టమవుతుందని అన్నారు. ఈ సందర్భంగా కామాఖ్య-చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్, గౌహతి-న్యూ జల్‌పాయ్‌గురి ఎక్స్‌ప్రెస్‌లను మోదీ జెండా ఊపి ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ బోడోలాండ్‌ను తప్పుడు హామీలతో దశాబ్దాలుగా వంచించిందని, బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాతే బోడోలాండ్ ప్రాంత ప్రజల కలలు సాకారమయ్యాయని అన్నారు. అటు కేంద్రంలో, ఇటు అస్సాంలో కాంగ్రెస్‌కు ప్రజలు ఉద్వాసన చెప్పి బీజేపీ-ఎన్డీయేకు అవకాశం ఇవ్వడంతో చిత్తశుద్ధితో తాము అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. కాంగ్రెస్ వివిధ గ్రూపుల మధ్య అసంతృప్తిని పెంచితే, శాంతి కోసం బీజేపీ పాటుపడిందని, బోడో పీస్ ఒప్పందంపై సంతకం చేసి అన్ని ప్రధాన సంస్థలు, గ్రూపులను ఏకతాటిపైకి తెచ్చిందని చెప్పారు. అస్సాంలో చొరబాటుదారులను కాంగ్రెస్ ప్రోత్సహించిందని, గిరిజనుల భూములను అక్రమంగా చొరబాటుదారులకు కట్టబెట్టిందని మోదీ విమర్శించారు. అయితే గిరిజనుల భూములు వారికే తిరిగి ఇప్పించేందుకు ముఖ్యమంత్రి శర్మ అవిశ్రాంతంగా కృషి చేశారని కొనియాడారు. దీనికి ముందు, అస్సాంలో రెండ్రోజుల పర్యటన కోసం గౌహతి వచ్చిన మోదీకి రాష్ట్ర గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య, ముఖ్యమంత్రి హిమంత బిశ్వా శర్మ, పలువురు రాష్ట్ర మంత్రులు, సీనియర్ అధికారులు సాదర స్వాగతం పలికారు.

# మూసీ అభివృద్ధిని బాధ్యతగా తీసుకున్నాం



- శ్రీశైలం వెళ్లిన గవర్నర్ శుక్లా - 20 టిఎంసిల గోదావరి జలాలు తరలిస్తాం - అద్భుత నగరాన్ని కాపాడుకునే బాధ్యత మనది - ఎవరు సూచనలు ఇచ్చినా తీసుకునేందుకు సిద్ధం - వరదలు వస్తే ప్రజలు నిరాశ్రయులు అవుతున్నారు - నదులను ఆక్రమించుకోవడం వల్లనే వరదలు - మూసీ ప్రాజెక్టును విమర్శిస్తున్న వారు అక్కడ ఉండగలరా?
- మూసీ ఇన్వెస్ట్స్ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి

02



02

## మూసీ ప్రక్షాళలను ఎప్పుడూ వ్యతిరేకించలే

ఇళ్లను కూలగొట్టడంపైనే మా అభ్యంతరం
మూసీ నీటితో రైతులకు
మేలు జరిగితే స్వాగతిస్తాం
మూసీకి ముందు సబర్మతిపై
అధ్యయనం చేయండి
పదేపదే బిజెపిని విమర్శించడం అపండి
తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు



## ముస్లింల సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్

### గజ్వేల్ ఇఫ్తార్ విందులో హరీష్ రావు విమర్శలు


**గజ్వేల్,మార్చి13నేషనలిస్ట్ వాయిస్**

రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని సిద్ధిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని మదీనా మసీదులో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లింలు ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు, గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి వారు ఇఫ్తార్ విందులో పాల్గొని, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

మిగతా 2 లో

## అమరావతి నిర్మాణాలు మరింత వేగవంతం

- నిర్మాణ పనుల వేగంగా పూర్తికి అనుమతి
- రూ.2,316 కోట్ల పరిపాలన అనుమతులు మంజూరు
- చిన్నతరహా పరిశ్రమల ద్వారా 17 వేల మందికి కొత్తగా ఉపాధి
- 3,500 సూక్ష్మ పరిశ్రమలకు రూ.300 కోట్ల ఆర్థిక సాయం
- 'సఖీ నివాస్' పేరుతో పిల్లల సంరక్షణకు హాస్టళ్ల ఏర్పాటు
- ఏప్రిల్ 2 నుంచి 90 రోజులపాటు జలధార కార్యక్రమం
- గ్యాస సరఫరాలో ఇబ్బందుఉల రాకుండా మంత్రుల పర్యవేక్షణ
- ఎపి కేబినేట్ సమావేశంలో కీలక నిర్ణయాలు



**అమరావతి,మార్చి13 నేషనలిస్ట్ వాయిస్**

అమరావతిలో ప్రతిష్ఠాత్మకమైన సచివాలయం, ప్రభుత్వ విభాగాధిపతుల టవర్ల నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ భవనాల్లో మెకానికల్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్ పనుల కోసం రూ.2,316 కోట్ల పరిపాలన అనుమతులను మంజూరు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది.

మిగతా 2 లో

## ఆవిష్కరణలు, పెట్టుబడులకు గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్: మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్,మార్చి13నేషనలిస్ట్ వాయిస్**

ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో ఆవిష్కరణల కేంద్రంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దామని రాష్ట్ర ఐటి, పరిశ్రమల మరియు వాణిజ్య శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాలతో పాటు ఫార్మా, డిఫెన్స్, ఏవియేషన్ పరిశ్రమలకు కూడా నగరం కీలక వేదికగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. ఆవిష్కరణలకు, పెట్టుబడులకు గ్లోబల్ హబ్ గా ఎదుగుతోందని చెప్పారు. బ్రిక్స్ దేశాల్లో పారిశ్రామికాభివృద్ధి, పెట్టుబడులకు అనువైన వాతావరణం, ఆధునిక సాంకేతికతల ప్రభావంపై అధ్యయనం చేయడానికి విచ్చేసిన జర్మన్ ప్రతినిధి బృందం సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును కలిసింది. 'గ్లోబల్ బ్రి÷-జడెస్' అనే అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఈ బృందంలో సభ్యులుగా ఉన్నారు. తెలంగాణలో ఉన్న పారిశ్రామిక అవకాశాలు, అంతర్జాతీయ పెట్టుబడిదారులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలపై మంత్రి వారితో చర్చించారు. మారుతున్న ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా సవాళ్లను ఎదుర్కొనేందుకు వినూత్న విధానాలను అమలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే ముందంజలో ఉందని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు తెలిపారు. పరిశ్రమలకు నిరంతర విద్యుత్ సరఫరా, నీటి లభ్యతలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రభుత్వాల మార్పుతో సంబంధం లేకుండా మెరుగైన పారిశ్రామిక విధానాలను కొనసాగిస్తూ పరిశ్రమలకు స్థిరత్వాన్ని కల్పిస్తున్నామని వివరించారు.

మిగతా 2 లో



## గ్యాస్ సరఫరాపై భయాందోళనకు గురి కావొద్దు

బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కోరత లేదు
అపోహలను అడ్డు పెట్టుకుని బ్లాక్ చేస్తే ఉపేక్షించేది లేదు
జిల్లాలో సమన్వయ కమిటీలతో తక్షణం సమావేశం ఏర్పాటు చెయండి
గ్యాస్ కొరత పై జరుగుతున్న ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పి కొట్టాలి
సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాలను నమ్మవద్దు
గృహ ,ఆసుపత్రులకు,విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వ ,ఆశ్రమాలకు ప్రాధాన్యత
ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ
కలెక్టర్లు,ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లతో ఉత్తమ్ వీడియో కాన్ఫరెన్స్



02

మొదటిపేజీ తరువాయి

# గ్యాస్ సరఫరాపై భయాందోళనకు గురి కావొద్దు

హైదరాబాద్,మార్చి13నేషనలిస్ట్ వాయిస్

అమెరికా-ఇరాన్ కు జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల్లో లేని పోనీ అపోహలు సృష్టించి వారిని గందరగోళంలో పడేసేలా జరుగుతున్న ప్రచారంపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎల్.పి.జి గ్యాస్ సరఫరాపై వినియోగదారులు గందరగోళం చెందుతున్న దృష్టా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఉదయం డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర లతో కలిసి జిల్లాల కలెక్టర్లు,ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎల్.పి.జి గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని,గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు.సోషల్ మీడియా వేదిక ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంతోటే కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించేందుకు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రస్థాయిలో తిప్పి కొట్టారు. ఇటువంటి గందరగోళం ఏర్పడినందునే రోజు వారిగా 72శాతం బుకింగ్స్ జరుగుతున్నాయని అయితే గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రిలకు,విద్యాసంస్థలకు,వృద్ధాశ్రమలకు,ప్రభుత్వ సంస్థలకు ప్రాధన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 810 ఎల్.పి.జి డిస్టిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి 29 లక్షల ఎల్.పి.జి కనెక్షన్లు ఉండగా రోజు వారిగా 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతుందని ఆయన వివరించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోనీ బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్లు ఎక్కడా నమోదు కాలేదని ఆయన చెప్పారు. అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు. తాజగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం,అక్రమంగా మళ్లించడం ,బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడనందుకు గాను ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేశామన్నారు.ఎల్.పి.జి డిస్టిబ్యూటర్లు ఇదే విదంగా ప్రవర్తిస్తే మరిన్నీ కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు,ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఆయా జిల్లాల్లో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక అధికారుల కమిటీ ఏర్పాటు చేసి రోజువారీ నిల్వలు,సరఫరా పరిస్థితిని సమీక్షించాలని ఆయన సూచించారు. పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి ,గ్రామిణ 45 రోజులకు ఒకమారు ఎల్.పి.జి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు.

మొదటిపేజీ తరువాయి

# ముస్లింల సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్

ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. 'ముస్లిం సోదరులకు రంజాన్ అత్యంత ప్రాముఖ్యమైన మాసం. ఆకలితో అలమటించే పేదవారి కడుపు బాధ ఎలా ఉంటుందో ఈ ఉపవాస దీక్షల ద్వారా ప్రతి ఒక్కరికి అర్థమవుతుందని' అన్నారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులపై స్పందిస్తూ.. 'గల్ఫ్ దేశాలలో యుద్ధ వాతావరణం వల్ల ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక భారం విపరీతంగా పెరిగిపోతోంది. దీని వల్ల నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. భవిష్యత్ లో పెట్రోల్ ధరలు పెరగడమే కాకుండా, గ్యాస్ సంక్షోభం ఏర్పడే ప్రమాదం ఉంది. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ముస్లిం సోదరుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం సోదరుల సంక్షేమం కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. గజ్వేల్ అభివృద్ధి కోసం ఇచ్చిన నిధులు తిరిగి వెనక్కి తీసుకుంది. కొత్త నిధులు ఇవ్వాల్సింది పోయి, ఉన్న నిధులు లాక్కోవడం దారుణం. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా ముస్లిం సోదరుల సంక్షేమం కోసం కట్టుబడ ఉంటామని' అన్నారు.

మొదటిపేజీ తరువాయి

# ఆవిష్కరణలు, పెట్టుబడులకు గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్: మంత్రి శ్రీధర్ బాబు

భౌగోళికంగా భారతదేశం నడిబొడ్డున ఉన్న హైదరాబాద్ ఏడాది పొడవునా ఆహ్లాదకర వాతావరణం, విభిన్న సంస్కృతుల సమ్మేళనంతో కూడిన కాస్మోపాలిటన్ జీవనశైలితో ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే వారికి 'సొంత ఊరు' అనే భావన కలిగిస్తోందని మంత్రి పేర్కొన్నారు. నగరం దక్షిణ భాగంలో ప్రతిష్ఠాత్మక 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్టు వేగంగా రూపుదిద్దుకుంటోందని తెలిపారు. ఇందులో భాగంగా ఏర్పాటవుతున్న ఏఐ సిటీ, నెట్ జీరో సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ వంటి ప్రాజెక్టులు రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని అన్నారు. తెలంగాణలో అపారమైన మానవ వనరులు, టాలెంట్ పూల్ అందుబాటులో ఉండటంతో పరిశ్రమలకు నిపుణుల కొరత తలెత్తే సమస్యే ఉండదని స్పష్టం చేశారు. ఇప్పటికే ఉద్యోగాల్లో ఉన్న వృత్తి నిపుణులతో పాటు కొత్తగా ఇంజనీరింగ్ పూర్తి చేసిన యువతను ప్రపంచ స్థాయి సవాళ్లకు సిద్ధం చేయడానికి ప్రభుత్వం స్కిల్లింగ్, రీ-స్కిల్లింగ్ కార్యక్రమాల ద్వారా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తున్నట్టు చెప్పారు. సెమీ కండక్టర్ రంగం తెలంగాణలో వేగంగా విస్తరిస్తోందని, చిప్స్ డిజైన్, తయారీ రంగాల్లో తైవాన్, కొరియా సంస్థలు ఇప్పటికే కార్యకలాపాలు ప్రారంభించాయని వివరించారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు దిగ్గజ కంపెనీలు ముందుకొస్తున్నాయని తెలిపారు. జర్మనీ సాంకేతికత తోడైతే ఇంజనీరింగ్ రంగంలో తెలంగాణ మరింత ముందుకు దూసుకెళ్తుందని శ్రీధర్ బాబు విశ్వాసం వ్యక్తం చేశారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు పూర్తయ్యే 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

# తిరుమల లడ్డూపై పిటిషన్ కొట్టివేత

న్యూఢిల్లీ,మార్చి13నేషనలిస్ట్ వాయిస్

తిరుమల లడ్డూ వ్యవహారంలో దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు ఈ వ్యవహారంపై కామెంట్లు చేయకుండా నిలువరించాలని మానూరు శ్రీనివాస్ పిటిషన్ వేశారు. ఈ కామెంట్లపై సీబీఐ ఎలాంటి దర్యాప్తు జరపలేదని పేర్కొన్నారు. అయితే.. దర్యాప్తు పెండింగ్‌లో ఉన్నప్పుడు జోక్యం చేసుకోలేమని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం స్పష్టం చేస్తూ పిటిషన్ కొట్టివేసింది. అన్ని అంశాలు పరిశీలించాకే సీబీఐతో సిట్ వేయించామని పేర్కొంది. ఏదైనా ఉంటే సీబీఐ ముందే చెప్పుకోవాలని సూచించింది.

# శ్రీశైలంలో భక్తులపైకి దూసుకెళ్లిన బొలెరో అప్రమత్తం కావడంతో తప్పిన ముప్పు

శ్రీశైలం,మార్చి13నేషనలిస్ట్ వాయిస్

శ్రీశైల మహాక్షేత్రంలోని టోల్ గేట్ వద్ద భక్తులపైకి బొలెరో వాహనం అదుపుతప్పి దూసుకెళ్లింది. వాహనం బ్రేక్ ఫెయిలై కూడలి వద్ద కొందరు కన్నడ భక్తులను ఢీకొడుతూ ముందుకెళ్లింది. ఈ ఘటనలో పలువురు గాయపడ్డారు. వీరిని దేవస్థానం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టారు. ఉగాది మహోత్సవాలను పురస్కరించుకొని ఆలయానికి అధిక సంఖ్యలో కన్నడ భక్తులు వస్తున్నారు. ఈ క్రమంలో కొందరు గాయపడ్డారు. బొలెరో దూసుకు వస్తుండడం గమనించి భక్తులు పక్కకు తప్పుకోవడంతో ముప్పు తప్పింది.

# అమరావతి నిర్మాణాలు మరింత వేగవంతం

మొదటిపేజీ తరువాయి

దీనిలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా రాజధాని అమరావతి నిర్మాణం నుంచి సాగునీటి ప్రాజెక్టుల వరకు పలు అంశాలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. సీఎం చంద్రబాబు నేతృత్వంలో శుక్రవారం జరిగిన ఏపీ మంత్రివర్గ సమావేశం రాష్ట్ర ప్రగతికి దిశానిర్దేశర చేసింది. చిన్నతరహా పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా 17 వేల మందికి కొత్తగా ఉపాధి కల్పించాలని నిర్ణయించారు. దీనికోసం 3,500 సూక్ష్మ పరిశ్రమలకు రూ.300 కోట్ల ఆర్థిక సాయం అందించనున్నారు. మహిళా ఉద్యోగుల కోసం 'సఖీ నివాస్' పేరుతో పిల్లల సంరక్షణ సౌకర్యాలు కలిగిన హాస్టళ్లను ఏర్పాటు చేయనున్నారు. పోలీసు శాఖలో 300 మంది హెడ్ కానిస్టేబుల్ పోస్టులను రిజర్వ్ సబ్ ఇన్ స్పెక్టర్ పోస్టులుగా అప్‌గ్రేడ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఏపీ పబ్లిక్ ఎంఎ÷-లాయ్‌మెంట్ ఆర్డర్‌లో పోలవరం, మార్కాపురం జిల్లాలను చేర్చాలని కేంద్రానికి ప్రతిపాదనలు పంపనున్నారు. పోలవరం ప్రాజెక్టులో కీలకమైన పనుల కోసం దాదాపు రూ.48 కోట్లను అదనంగా కేటాయించారు. మే 15 నాటికి సాగునీరు విడుదల చేయాలని, ఆ లోపు కాలువలు, డ్రెయిన్ల మరమ్మతుల కోసం 'జలధార' కార్యక్రమాన్ని ఏప్రిల్ 2 నుంచి 90 రోజుల పాటు చేపట్టాలని సీఎం ఆదేశించారు. అమరావతి అభివృద్ధి, ఉపాధి సృష్టి, జలవనరులు, వ్యవసాయం, పరిశ్రమలు, పర్యాటకం, విద్యుత్ అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకుంది. సీఆర్డీఏ నిర్ణయాలకు రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది.తిరుపతి, విజయవాడ, విశాఖ అప్పీల్ కార్యాలయాల పరిధిపై నిర్ణయం తీసుకున్నారు. ఏపీ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ చట్ట గెజిట్‌కు ఆమోదం పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ ఆర్డర్‌లో పోలవరం, మార్కాపురం జిల్లాలు చేర్చే ప్రతిపాదనలను కేంద్రానికి పంపే అజెండాకు అమోదం. పోలవరం ప్రాజెక్ట్ హెడ్ వర్క్స్‌లో అదనపు గ్రానైట్ కొనుగోలు, లైనింగ్ పనులకు రూ.23.47 కోట్లు కేటాయింపు, పోలవరం ప్యాకేజ్-64 పనులకు రూ.24.51 కోట్లు మంజూరుకు అనుమతి లభించింది. ధవళేశ్వరం ఇరిగేషన్ సర్కిల్‌లో అత్యవసర మరమ్మతు పనులకు నిధుల మంజూరు చేస్తూ ఆమోదించింది. క్యాబినెట్‌లో అజెండా అంశాలు ముగిసిన తర్వాత వివిధ అంశాలపై సీఎం చర్చించారు. గ్యాస్ కొరత రాకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. కొందరు గ్యాస్‌కు బదులుగా ఎలక్ట్రిక్ స్టవ్‌లు వాడుతున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఎలక్ట్రిక్ స్టవ్‌లతో విద్యుత్ డిమాండ్ పెరగడంతో పరిస్థితి పర్యవేక్షించాలని సీఎం సూచించారు. ఏప్రిల్ 2న శాఖల పనితీరుపై నివేదికలు ఇస్తానని, వాటి ఆధారంగా సమీక్ష చేసుకొని పురోగతి సాధించాలని సూచించారు. ఏప్రిల్ 2 నుంచి 90 రోజులపాటు జలధార కార్యక్రమం చేపట్టాలన్నారు. కాలువలు, డ్రెయిన్లు శుభ్రం చేయించి భూగర్భ జలాలను పెంచాలన్నారు. మే 15 నాటికి సాగునీరు విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. చివరి ఎకరానికి కూడా నీరిచ్చేలా జలధార కార్యక్రమం జరగాలని సీఎం ఆదేశించారు.కేబినెట్ అజెండా ముగిసిన తర్వాత సీఎం చంద్రబాబు గ్యాస్ సరఫరా, విద్యుత్ వినియోగంపై చర్చించారు. పశ్చిమాసియా సంక్షోభం కారణంగా గ్యాస్ కొరత ఏర్పడకుండా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. గ్యాస్ కొరత వల్ల ప్రజలు ఎలక్ట్రిక్ స్టవ్‌ల వైపు మళ్లుతున్నారని, దీనివల్ల విద్యుత్ డిమాండ్ పెరిగే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 2న ప్రభుత్వ శాఖల పనితీరుపై నివేదికలు విడుదల చేస్తానని.. ఆ ఆధారంగా మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని మంత్రులకు దిశానిర్దేశంచేశారు.

# మూసీ అభివృద్ధిని బాధ్యతగా తీసుకున్నాం

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్,మార్చి13నేషనలిస్ట్ వాయిస్

మూసీ అభివృద్ధి బాధ్యతాయుతంగా చేపట్టాలని ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విదేశాల్లో పలు నదులను సందర్శించి అధ్యయనం చేశారని, ఇప్పటికీ బృహత్కార్యాచరణ చేపట్టకపోతే భవిష్యత్ తరాలు క్షమించవన్నారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఆర్‌డీసీఎల్) ఆధ్వర్యంలో నిర్వహించిన 'మూసీ ఇన్సైట్స్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రెండేళ్లుగా నిపుణులు, అధికారులతో క్షుణ్ణంగా ప్రతి అంశం పరిశీలించామని చెప్పారు. నిజాంలు, బ్రిటీషర్లు సికింద్రాబాద్ నగరాన్ని నిర్మించారు. ఈసీ, మూసీ వరదల నియంత్రణకు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నిర్మించారు. వందేళ్ల క్రితం నిర్మించిన జలాశయాలు నేటికీ ప్రజల దాహార్తి తీరుస్తున్నాయి. ప్రపంచ పరిణామాలు, పర్యావరణ మార్పులను పరిగణనలోకి తీసుకోవాలి. అపార మేధో సంపత్తి ఉందని చెప్పేవారు ప్రాజెక్టులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఏమైనా తప్పులు చేస్తే సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నాం అని బిఆర్ఎస్‌ను ఉద్దేశించి అన్నారు. మూసీ, ఈసీ సంగమ స్థానం లంగర్ హౌస్ వద్ద బాపూ ఘాట్‌ను పర్యాటక కేంద్రం చేస్తాం అన్నారు. కృష్ణా, గోదావరి జలాలతో ప్రజల దాహార్తి తీర్చాలని ప్రయత్నించాం. గోదావరి జలాలు 20 టీఎంసీలను మూసీకి తరలించే పనులు చేపట్టామని అన్నారు. మూసీలో నిరంతరం 2.5 టీఎంసీల గోదావరి జలాలు ప్రవహించేలా చర్యలు తీసుకుంటున్నాం. మిగతా 17.5 టీఎంసీల గోదావరి జలాలతో హైదరాబాద్ ప్రజల దాహార్తి తీర్చేయత్నం చేస్తున్నాం. ఎంతో ఘనమైన మూసీ చరిత్ర కాలగర్భంలో కలిసిపోతోంది. రాజకీయ ప్రయోజనాల కోసం చరిత్రను కాలగర్భంలో కలిపేద్దామా అని ప్రశ్నించారు. మేం చేపడుతున్న ప్రాజెక్టు ఎవరికీ వ్యతిరేకం కాదు. పాతబస్తీలో మెట్రో, రోడ్ల విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయి. అభివృద్ధి పనుల కోసం రూ. వేల కోట్లు ఖర్చు పెడుతున్నాం అని వివరించారు. హైదరాబాద్ నగరంలోని చెరువులను పునరుద్ధరిస్తున్నాం. అందుకు ప్రజలు మాకు ఘన స్వాగతం పలుకుతున్నారు. మూసీ అభివృద్ధిని అడ్డుకుంటున్నవాళ్లు.. మూసీ పక్కన నివసిస్తారా? అలాంటి వాళ్లకు కంటెయినర్ హౌస్‌లు ఇస్తా.. అక్కడ నివసిస్తారా? మూసీకి వరదలొస్తే వేలాదిమంది నిరాశ్రయులవుతున్నారు. నీళ్లు ప్రవహించే ప్రాంతాలను మనం ఆక్రమించుకోవడం వల్లే వరదలొస్తున్నాయి. మూసీ ప్రక్షాళన చేయకపోతే నల్గొండ ప్రజలు తీవ్రంగా నష్టపోతారు. భవిష్యత్ తరాలకు కోలుకోలేని దెబ్బ తగులుతుంది. వారి బాధల్ని కూడా పరిగణలోకి తీసుకొని ప్రాజెక్టుపై ముందుకు వెళ్తున్నాం. దీనికి అందరి సహకారం కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు.మూసీ ప్రాజెక్టుపై కొందరు ఉద్దేశపూర్వకంగా ప్రజల్ని ఆందోళనకు గురి చేశారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మరికొందరు అసంపూర్తి సమాచారంతో తప్పుడు ప్రచారం చేశారన్నారు. ప్రజలకు నిజాలు చెప్పాల్సిన బాధ్యత తనపై ఉందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. ఇతర దేశాలు వేగంగా అభివృద్ధి వైపు పయనిస్తున్నాయని తెలిపారు. మనం కూడా అభివృద్ధి వైపు పయనించాలనే మూసీ పునరుజ్జీవం చేస్తున్నట్లు సీఎం రేవంత్ వివరించారు. ప్రజలు మమ్మల్ని నమ్మి అధికారం ఇచ్చారన్నారు. వారికి తాము కాపాలదారులుగా ఉంటామని స్పష్టం చేశారు. సింగపూర్, దుబాయ్, లండన్, సియోల్ నగరాలలో తాను పర్యటించానని చెప్పారు. మనకు ఏం అవసరమో అక్కడ స్టడీ చేసి వచ్చామన్నారు. నదీ పరీవాహక ప్రాంతాల్లోనే ఆర్థిక వ్యవస్థ విరాజిల్లిందన్నారు. గొప్ప నగరం హైదరాబాద్‌ను నిజాం రాజులు మనకు అందించారని తెలిపారు. వందేళ్ల క్రితం నిర్మించిన జలాశయాలు నేటికీ ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయని చెప్పారు. మూసీ అభివృద్ధి బాధ్యతాయుతంగా చేపట్టాలని ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. తమకు పొలిటికల్ డిఫరెన్స్ ఉండొచ్చు.. కానీ పొలిటికల్ పెరాలసిస్ లేదని కుండబద్దలు కొట్టారు. మూసీ పునరుజ్జీవనాన్ని బీఆర్ఎస్, బీజేపీలు ఎందుకు వ్యతిరేకిస్తున్నాయని ఆయన సందేహం వ్యక్తం చేశారు. వ్యతిరేకించడం కాదు.. ఎలా చేద్దామో సలహా ఇవ్వండంటూ ఆయా పార్టీల అధినేతలు, అగ్రనేతలకు సీఎం రేవంత్ సూచించారు.

# మూసీ ప్రక్షాళనను ఎప్పుడూ వ్యతిరేకించలే

మొదటిపేజీ తరు...

హైదరాబాద్,మార్చి13నేషనలిస్ట్ వాయిస్

మూసీ ప్రాజెక్ట్‌పై బీజేపీకి వ్యతిరేకత లేదని.. కాని పేదల ఇళ్లు కూల్చడాన్ని మాత్రం వ్యతిరేకిస్తామని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా రాంచందర్ రావు శుక్రవారం హైదరాబాద్‌లో మాట్లాడారు. మూసీపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ పట్ల బీజేపీకి ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. మూసీ నది పునరుజ్జీవనానికి కానీ.. మూసీ ప్రాజెక్ట్‌ను కానీ బీజేపీ ఎప్పుడూ వ్యతిరేకించలేదని తెలిపారు. మూసీ నది హైదరాబాద్ నగరం నుంచి కృష్ణానదిలో కలిసే వరకు పరిశుభ్రంగా ఉండాలని.., అందులో స్వచ్ఛమైన నీరు ప్రవహించాలని.. ఆ నీరు రైతులకు సాగునీటి కోసం ఉపయోగపడాలని తమ పార్టీ కోరుకుంటోందని తెలిపారు. అయితే ఈ అంశంపై కాంగ్రెస్ నేతలు పదేపదే తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి కానీ, మంత్రి పొన్నం ప్రభాకర్ కానీ.. బీజేపీపై రకరకాల వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. కానీ మూసీ విషయంలో బీజేపీ వైఖరి మొదటి నుంచీ ఒకటేనని గుర్తు చేశారు. మూసీ నది తప్పకుండా పునరుజ్జీవనం కావాలని తమ పార్టీ ఇప్పటికీ చెబుతుందన్నారు. కానీ 'గాంధీ సరోవర్' పేరుతో అక్కడ నివసిస్తున్న పేద, మధ్య తరగతి కుటుంబాల ఇళ్లను కూల్చడం అంగీకారయోగ్యం కాదన్నారన్నారు. మధుబన్ పార్క్, విఘ్నేశ్వర్ కాలనీ వంటి ప్రాంతాల్లో చట్టబద్ధంగా నిర్మించిన ఇళ్లను కూల్చాల్సిన అవసరం లేదని తెలిపారు. ఆ ఇళ్లను కూల్చకుండానే మూసీని శుద్ధి చేయవచ్చునన్నారు. సబర్మతి నదిని ఉదాహరణగా తీసుకునే వారు.. ముందుగా అసలు అక్కడ ప్రాజెక్టు ఎలా ఏర్పాటు చేశారో తెలుసుకోవాలంటూ కీలక సూచన చేశారు. ఒకప్పుడు సబర్మతి సైతం మూసీలా కాలుష్యంతో, దుర్వాసనతో ఉండేదని గుర్తుచేశారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాత.. నర్మదా నది నుంచి నీటిని సబర్మతికి మళ్లించి, నదుల అనుసంధానం చేయడం ద్వారా ఆ నదిని శుభ్రపరిచారని చెప్పారు. అక్కడ నివసిస్తున్న పేద కుటుంబాలను ముందుగా పునరావాసం కల్పించి.. ప్రత్యామ్నాయ గృహాలు ఇచ్చిన తర్వాతే ప్రాజెక్టు చేపట్టారని గుర్తు చేశారు. సుమారు 4 వేల కుటుంబాలకు ప్రత్యామ్నాయ గృహాలు ఇచ్చిన తర్వాతే అభివృద్ధి పనులు చేపట్టారని, ప్రజల జీవితం దెబ్బతినకుండా జరిగేదే నిజమైన అభివృద్ధి అని పేర్కొన్నారు. మధుబన్ పార్క్, విఘ్నేశ్వర్ కాలనీ తదితర ప్రాంతాల్లో నివసిస్తున్న కుటుంబాలను నిరాశ్రయులను చేయడాన్ని బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. అభివృద్ధి పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల ఇళ్లు కూల్చడం అన్యాయమన్నారు. గాంధీ సరోవర్ కోసం భూమి అవసరమైతే ప్రాజెక్టును రియలైన్ చేసుకోవచ్చని సూచించారు. ఒక్క ఇల్లు కూడా దెబ్బతినకుండా ప్రణాళిక రూపొందించాలన్నారు. గాంధీ విగ్రహం నిర్మించాలనుకుంటే వెయ్యి అడుగులైనా, రెండువేల అడుగులైనా ఆకాశాన్ని తాకేలా నిర్మించొచ్చని, దానికి బీజేపీకి ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపారు. కానీ పేదల ఇళ్లు కూల్చి వారి జీవనాధారాన్ని దెబ్బతీస్తే మాత్రం బీజేపీ తప్పకుండా వ్యతిరేకిస్తుందని హెచ్చరించారు. ముందుగా మూసీని శుద్ధిచేసి, ఆ తర్వాత అభివృద్ధి పనులు చేపట్టాలని, దానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. దేశంలో గ్యాస్, ఆయిల్, డీజిల్, పెట్రోల్ దొరకవని ప్రజల్లో భయాందోళనలు సృష్టించడం పూర్తిగా బాధ్యతారాహిత్యమని అన్నారు. రాహుల్ గాంధీ వంటి కాంగ్రెస్ నేతలు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ప్రపంచంలో యుద్ధాలు, ఉద్రిక్తతలు ఉన్నప్పుడు వాటి ప్రభావం ప్రపంచవ్యాప్తంగా, భారతదేశంపైనా కనిపించవచ్చని, కానీ అదే పేరుతో దేశంలో కొరత వస్తుందని భయాందోళనలు సృష్టించడం సరికాదన్నారు. ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని చెప్పారు. విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్, ప్రధాని నరేంద్ర మోదీ.. సంబంధిత దేశాల నాయకులతో మాట్లాడి, భారతదేశానికి రావాల్సిన చమురు, గ్యాస్ సరఫరా హోర్ముజ్ జలసంధి ద్వారా అంతరాయం లేకుండా దేశానికి చేరేలా చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. భారతదేశం ఒకే ప్రాంతంపై ఆధారపడదని, దాదాపు 40 శాతం ముడి చమురు ఇతర దేశాల నుంచీ వస్తోందని చెప్పారు. అందువల్ల దేశంలో గ్యాస్ సిలిండర్లు, పెట్రోల్, డీజిల్ కొరత ఉండదన్నారు. యుద్ధ పరిస్థితుల వల్ల రవాణాలో స్వల్ప ఆలస్యాలు ఉండొచ్చని.. కానీ ఇంధన కొరత మాత్రం ఉండదని స్పష్టం చేశారు. ప్రపంచంలో ఎలాంటి పరిస్థితులు వచ్చినా భారత ప్రజలు వాటిని ఎదుర్కొనే శక్తి కలిగిన వారని చెప్పారు. అలాంటి సమయంలో నాయకులు.. ప్రజల్లో ధైర్యం నింపాల్సిందే తప్ప, భయాందోళనలు కలిగించడం పెద్ద తప్పు అని పేర్కొన్నారు. దేశంలో గృహ వినియోగ ఎల్‌పీజీ, గ్యాస్ సరఫరాలో ఎలాంటి కొరత ఉండదని ప్రధాని ఇప్పటికే స్పష్టం చేశారని గుర్తు చేశారు. సాధారణ ప్రజలకు ఇంధన సరఫరా నిరంతరం కొనసాగుతుందని కేంద్ర ప్రభుత్వం సైతం హామీ ఇచ్చిందన్నారు. అందువల్ల వాస్తవాలు తెలుసుకోకుండా ప్రజల్లో భయాందోళనలు కలిగించే వ్యాఖ్యలు చేయడం సరికాదని బీజేపీ రాంచందర్ రావు తెలిపారు.

# ఎపి జెన్కో అద్భుత ప్రతిభ ఒకే రోజు 6160 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పత్తి

అమరావతి,మార్చి13నేషనలిస్ట్ వాయిస్

ఏపీ పవర్ జనరేషన్ కార్పొరేషన్ విజయాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. ఏపీ జెన్కో ఒకే రోజు 6160 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పత్తి సాధించి సరికొత్త చరిత్ర సృష్టించిందని వ్యాఖ్యానించారు. ఈ నెల 11వ తేదీన, 6160 మెగావాట్ల ఉత్పత్తితో 93.19 శాతం సామర్థ్యాన్ని సాధించడం గొప్ప విషయమని తెలిపారు. ఈ రికార్డు ఒక్కరోజే సాధించడం ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగానికి సాక్ష్యమని పేర్కొన్నారు. ఈ ఘనత సాధించడంలో భాగస్వాములైన జెన్‌కో ఎ÷-లాంట్ల కార్మికులు, ఉద్యోగులు, సిబ్బంది, ఉన్నతాధికారులకు, శాఖా మంత్రికి, మొత్తం జెన్‌కో టీమ్‌కు సీఎం ప్రత్యేక అభినందనలు తెలిపారు. కూటమి ప్రభుత్వ 20 నెలల పాలనలో విద్యుత్ రంగం పుంజుకుని వెలుగులు జిమ్ముతోంది అనేందుకు ఈ ఘనత సాక్ష్యమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాబోయే రోజుల్లో జెన్‌కో సాధించే విజయాలు రాష్ట్రానికి మాత్రమే కాకుండా, దేశానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఒకే రోజు 6160 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సాధించటం జెన్‌కోకి చరిత్రాత్మక ఘనత అని వెల్లడించారు. ఈ విజయంతో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగం భవిష్యత్తులో మరిన్ని రికార్డులు సృష్టించేందుకు సిద్ధమైందని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.

# అమీన్‌పూర్ సర్కిల్‌లో ఫైర్ సేఫ్టీ తనిఖీలు

**అమీన్పూర్/ నేషనలిస్ట్ వాయిస్**


ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “99 రోజుల యాక్షన్ ప్లాన్“ కార్యక్రమంలో భాగంగా, ఈరోజు అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలో “ప్రిపరేటరీ వర్క్ – ఫైర్ సేఫ్టీ“ పై ముమ్మర తనిఖీలు నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ పర్యవేక్షణలో ఏసీపీ, టీపీబీఓ, టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.తనిఖీల వివరాలు36 వాణిజ్య భవనాల్లో క్షుణ్ణంగా పరిశీలన.16 భవనాల్లో లోపాలు గుర్తించి నోటీసులు జారీ.అగ్ని భద్రత నిబంధనలు పాటించకపోతే ప్రాణ, ఆస్తి నష్ట ప్రమాదం హెచ్చరిక.క్షేత్రస్థాయి చర్యలుట్రెండ్స్ భవన సెల్లార్‌లో చెత్తాచెదారం పేరుకుపోయి ఉండటాన్ని గమనించి తొలగించాలని ఆదేశాలు. విజేత భవన మేనేజర్ భద్రతా పరికరాలు ప్రదర్శించారు. ప్రజల భద్రతే లక్ష్యంగా తనిఖీలు కొనసాగుతాయి.
99 రోజుల యాక్షన్ ప్లాన్ ముఖ్యాంశాలువాణిజ్య భవన యజమానులకు అగ్ని భద్రత అవగాహన.సెల్లార్లలో ప్రమాదకర వస్తువులు లేకుండా చూడటం.భద్రతా పరికరాల అమరిక, పనితీరు పర్యవేక్షణ.లోపాలకు నోటీసులు ఇచ్చి సరిదిద్దేలా చూడటం.




# పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో నూతన పాలకవర్గం తొలి సర్వసభ్య సమావేశం

**పెద్దపల్లి, మార్చి 13 (నేషనలిస్ట్ వాయిస్‌ప్రతినిధి):**

పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో నూతన పాలకవర్గం తొలి సర్వసభ్య సమావేశం చైర్మన్ నూగిళ్ల మల్లయ్య అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశానికి పెద్దపల్లి శాసనసభ్యుడు చింతకుంట విజయరమణ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే విజయరమణ రావును మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, వైస్ చైర్మన్ ముస్తాన్ నజ్ నయ్యర్, కౌన్సిలర్లు స్వాగతం పలికారు. అనంతరం నూతన పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. అదే విధంగా ఎమ్మెల్యే విజయరమణ రావు నూతనంగా ఎన్నికైన మున్సిపల్ పాలకవర్గ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలోని అన్ని వార్డులను సమగ్రంగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా తీసుకుని పని చేయాలని సూచించారు. పట్టణ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అందించే దిశగా మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.పట్టణంలో పారిశుధ్యం మెరుగుపరచడం, తాగునీటి సరఫరా సక్రమంగా నిర్వహించడం, రోడ్ల మరమ్మతులు చేపట్టడం, వీధి దీపాలను ఏర్పాటు చేయడం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అలాగే పట్టణ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై సర్వసభ్య సమావేశంలో చర్చించి అవసరమైన



సూచనలు చేయడం జరిగిందని తెలిపారు. పెద్దపల్లి పట్టణాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దే దిశగా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కూడా అధికారులకు సూచించారు.

# పటాన్‌చేరు మార్కెట్ కమిటీకి కొత్త చైర్మన్-వైస్ చైర్మన్ శుభాకాంక్షలు తెలిపిన గడ్డం శ్రీశైలం

**పటాన్చెరు/ నేషనలిస్ట్ వాయిస్**





నూతనంగా ఎన్నికైన పటాన్‌చేరు మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం , వైస్ చైర్మన్ శ్రీ పాట్లోల్ల రాజశేఖర్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి పటాన్‌చేరు బ్లాక్ కాంగ్రెస్ నాయకుడు గడ్డం శ్రీశైలం , 18వ వార్డు కౌన్సిలర్ శ్రీ మన్నే రాఘవేంద్ర ముఖ్య అతిథులుగా హాజరై, వారికి శుభాకాంక్షలు తెలిపారు.రైతుల సంక్షేమం, మార్కెట్ అభివృద్ధి కోసం కృషి చేస్తామని నూతన పదవీదారులు హామీ ఇచ్చారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరై అభినందించారు.

# అసాంఘిక కార్యక్రమాలకు యువత దూరంగా ఉండాలి

**- గుడుంబా విక్రేత లపై దాడి ఒకరు అరెస్ట్ - అక్రమ ఇసుక రవాణా పై వరుస దాడులు**

**- ఇసుక ట్రాక్టర్ సీజ్ ఇద్దరి పై కేసు నమోదు**

**చిట్యాల మార్చి 13 నేషనలిస్ట్ వాయిస్‌న్యూస్**

చిట్యాల మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలోని గుడుంబా విక్రేతలపై దాడి చేసి జన్నె సారయ్య పై పై కేసు నమోదు చేసినట్టు ఎస్సై సతీష్ తెలిపారు వారు మాట్లాడుతూ చిట్యాల మండల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతున్నట్లు చిట్యాల ఎస్సై సతీష్ తెలిపారు. మండలంలో అక్రమ గుడుంబా విక్రయాలు మరియు అనుమతి లేని ఇసుక రవాణా పై వరస దాడులు చేస్తూ చట్ట వ్యతిరేక పనులు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకున్నట్టు తెలిపారు కాల్వపల్లి నుండి భూపాలపల్లికి ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న జాన్ డీర్ ట్రాక్టర్ ను పోలీసులు పట్టుకున్నారు.డ్రైవర్ దొడ్ల జగదీష్ , గర్మిల్లపల్లి.యజమాని: ఆకుల శ్రవణ్ , వెలిశాలపల్లి.అనుమతి లేని ఇసుక రవాణాకు పాల్పడినందుకు ఇద్దరిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు

**యువతకు మరియు తల్లిదండ్రులకు**

**కీలక విజ్ఞప్తి -ఎస్సై సతీష్**

పరీక్షలు ముగిసిన తరుణంలో విద్యార్థులు మరియు యువత పెడదారి పట్టకుండా ఉండాలని ఎస్సై సతీష్ హెచ్చరించారు యువత పేకాట, గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి. పరీక్షలు పూర్తయ్యాక పిల్లలు ఈత కోసం చెరువులు, కుంటల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి.“చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు ఈ కార్యక్రమలొఎఎస్సై సమ్మి రెడ్డి మరియు కానిస్టేబుల్ సందీప్ పాల్గొన్నారు.



# శ్రీ శంభు లింగేశ్వర స్వామి ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

**నేషనలిస్ట్ వాయిస్‌రామన్నపేట మండలం మార్చి 13**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామంలో ఈనెల 15వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరిగే శ్రీ శంభు లింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను శుక్రవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వనం సత్తయ్య,మాజీ ఎంపీటీసీలు తిమ్మాపురం మహేందర్ రెడ్డి,బర్ల బాబురావు,ఈడెం స్వరూప స్మారక ట్రస్ట్ చైర్మన్ ఈడెం శ్రీనివాస్, ఆలయ ప్రధాన కార్యదర్శి కనుతాల శశిధర్ రెడ్డి,కమిటీ సభ్యులు కర్రె సంతోష్ ,దేవరకొండ ఉపేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.



# వెలిమలలో లక్ష్మీ అనంతపద్మనాభ స్వామి బ్రహ్మోత్సవాలు

**మాజీ కౌన్సిలర్ రవీందర్ రెడ్డి, ఒగ్గు సుచరిత కొమరయ్య ఆధ్వర్యంలో**

**పటాన్చెరు / నేషనలిస్ట్ వాయిస్**





పటాన్‌చెరు నియోజకవర్గం ముత్తంగి డివిజన్ పరిధిలోని వెలిమల గ్రామంలో శ్రీ లక్ష్మీ అనంతపద్మనాభ స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ రవీందర్ రెడ్డి, ఒగ్గు సుచరిత కొమురయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.తెలంగాణ మాజీ ప్రోటెం చైర్మన్ భూపాల్ రెడ్డి, పటాన్‌చెరు బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.పటాన్‌చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తోంట అంజయ్య యాదవ్, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ భూచి రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జగనాథ్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, దయాకర్ తదితరులు హాజరయ్యారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

# అంజన్న ఆశీర్వాద యాత్ర కు తరలిరండి...!

**- కొండగట్టు వరకు పాదయాత్ర.**

**- తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి**

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**



కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ కుమార్ శనివారం తలపెట్టిన అంజన్న ఆశీర్వాద యాత్ర కు ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి శుక్రవారం నాటి సమావేశం లో కోరారు.ఇటీవల జరిగిన కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలుచుకొని మేయర్, డిప్యూటీ మేయర్ స్థానాలను కైవసం చేసుకున్న సందర్భంగా కొండగట్టు అంజన్న కు మొక్కులు అప్పజెప్పే క్రమంలో ఈ పాదయాత్ర ను తలపెట్టినట్లు పేర్కొన్నారు.కరీంనగర్ కార్పొరేషన్ పై మొదటిసారి కాషాయపు జెండా ఎగిరేలా సహకరించిన అంజన్న భక్తులకు, హిందుత్వ వాదులకు సేవచేసే భాగ్యం కల్పించిన ఆ కొండగట్టు ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండేలా ఈ పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు.పాదయాత్ర లో పాల్గొనేవారంతా శనివారం ఉదయం 6:30 గం.లకు కరీంనగర్ లోని మహాశక్తి ఆలయం వద్దకు చేరుకొని, అల్పాహారం ముగించుకొని బండి సంజయ్ తో పాదయాత్ర లో పాల్గొనాలని సూచించారు.హనుమాన్ భక్తులు, హిందుత్వ వాదులు,ధర్మాన్ని నమ్ముకున్నవారు, బీజేపీ కార్యకర్తలు తదితర వర్గాల ప్రజలంతా తప్పకుండా హాజరై ఆశీర్వాద యాత్ర ను విజయవంతం చేయాలని కోరారు.

# విద్యార్థులు ఉపాధ్యాయులు అయినవేళ

**గౌతమ్ మోడల్ స్కూల్లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు**

**మాడుగులపల్లి మార్చి 13 నేషనలిస్ట్ వాయిస్**

మాడుగులపల్లి మండలంలోని ఆగమోత్కూర్ గ్రామం గౌతమ్ మోడల్ స్కూల్లో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరస్పాండెంట్ శిరీష, చైర్మన్ రమేష్ రెడ్డి లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ మహేశ్వరి మాట్లాడుతూ మా పాఠశాలలో అన్ని సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో వైభవంగా జరుపుకుంటాం అని, విద్యార్థులకు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు , క్రీడలు వంటివి నేర్పుతున్నామని అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు అయినవేళ ఎమ్మెల్యే కలెక్టర్ డాక్టర్ గా విద్యార్థులు వారి విధులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిత, స్వప్న ,రష్మిక ,ప్రమీల, సనా విద్యార్థులు పాల్గొన్నారు

# అసంఘటిత కార్మికులకు పెన్షన్ పథకం

**నేషనలిస్ట్ వాయిస్/ భద్రాచలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా - మార్చి 13-**

తెలంగాణ దిశ – ప్రధానమంత్రి శ్రమ్ యోగి మాన్ ధన్ పథకం కింద ప్రతి కార్మికులకు ప్రతినెల 3000 రూపాయలు జీవితకాలం పెన్షన్ పొందే అవకాశం వచ్చిందని భద్రాచలం లేబర్ ఆఫీసర్ అంబటి ఏసు పాదం లేబర్ కార్యాలయంలో కార్మికులకు అవగాహన కార్యక్రమంలో తెలియజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కార్మిక శాఖ అసంఘటిత కార్మికులకు అదే విధంగా చిరు వ్యాపారులకు పెన్షన్ పథకం కార్మికులు అందరూ వినియోగించుకోవాలని కోరారు. 18 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల లోపు వారు ఈ పథకంలో చేరి 60 సంవత్సరాలు తర్వాత 3000 రూపాయలు జీవితకాలం పెన్షన్ పొందే అవకాశం ఉందన్నారు. పథకాలకు అర్హులైన వారు ఆదాయ పన్ను పరిధిలోకి రానివారు, నెలసరి ఆదాయం 15000 లోపు ఉన్న అసంఘటిత కార్మికులు, ఈఎస్ఐ ఈపీఎఫ్ సదుపాయం లేని వారు, డ్రైవర్లు క్లీనర్లు కండక్టర్లు, డ్వాక్రా ఆశా వర్కర్లు విద్యా వాలంటీర్లు అంగనవాడి మధ్యాహ్న భోజన కార్మికులు, దుకాణాల్లో, సంస్థల్లో పని చేసేవారు వీరందరూ అర్హులని ఆయన తెలిపారు. ఈ పథకంలో చేరాలంటే మీసేవ ద్వారా చేరాలి, ఆధార్ కార్డ్ జిరాక్స్,బ్యాంక్ అకౌంట్ మొదటి పేజీ జిరాక్స్ మొబైల్ నెంబర్ ఇవ్వవలసి ఉంటుందని తెలిపారు. లబ్ధిదారుల ప్రీమియం నెలకు 55 రూపాయల నుండి 200 వరకు వారు వయసును బట్టి సభ్యుడు కట్టిన చందాకు సమానంగా కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తుందని లేబర్ ఆఫీసర్ చేసిన ఎస్ పాదం తెలిపారు. ఈ కార్యక్రమంలో లేబర్ కార్యాలయం సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.



# శ్రీదేవి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో హ్యాకథాన్ 2కె26 ప్రారంభం

**హైదరాబాద్, మార్చి 13నేషనలిస్ట్ వాయిస్:**



శ్రీదేవి మహిళా ఇంజనీరింగ్ కళాశాల (ఎస్ డబ్ల్యూఈసి) 36 గంటల కోడింగ్ కోలాహలం అయిన హ్యాకథాన్ 2కె26 ప్రారంభోత్సవాన్ని నిర్వహించింది.ఈ కార్యక్రమానికి హైదరాబాద్‌లోని డిఆర్ డిఓ లోని అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లాబొరేటరీ (గా ఎస్ ఎల్) డైరెక్టర్ డాక్టర్ బి. వి. పాపారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.భారతదేశ రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేయడంలో మహిళా ఆవిష్కరణ మరియు సాంకేతికత యొక్క ప్రాముఖ్యతను డాక్టర్ బి. వి. పాపారావు తన ప్రసంగంలో నొక్కిచెప్పారు.ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్వాలిటీ అక్రిడిటేషన్ (ఐ ఐ క్యూ ఎ) సిఇఓ డాక్టర్ టి. రవీందర్ రెడ్డి, ఎస్ డబ్ల్యూఈఎస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. నర్మద, ఫ్లైడ్రోనిక్స్ సిఇఓ శ్రీ కె. శ్రీవాస్తవ్ వంటి ప్రముఖులు ఉన్నారు.ఈ హ్యాకథాన్‌లో వివిధ తొమ్మిది డొమైన్‌లలో 800 మంది విద్యార్థులు తమ కోడింగ్ నైపుణ్యాన్ని మరియు సమస్య పరిష్కార నైపుణ్యాలను ప్రదర్శిస్తున్నారు. 36 గంటల పాటు జరిగే ఈ కార్యక్రమంలో ఎస్ఐ, ఎం ఎల్, సైబర్ సెక్యూరిటీ, స్మార్ట్ సిటీ & గవర్నెన్స్, వ్యవసాయం & గ్రామీణ సాంకేతికత, 70 సాఫ్ట్‌వేర్ సమస్యలు మరియు 40 హార్డ్‌వేర్ సమస్యలతో స్మార్ట్ సర్వీసెస్ వంటి రంగాలలో వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి జట్లు పోటీపడతాయి. “విద్యార్థులు వారి నైపుణ్యాలు మరియు సృజనాత్మకతను ప్రదర్శించడానికి ఒక వేదికను అందించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము“ అని హ్యాకథాన్ 2కె26 కన్వీనర్ డాక్టర్ బి. నరేంద్ర కుమార్ అన్నారు. ప్రోగ్రామ్ కన్వీనర్ మాట్లాడుతూ, మేము 09.03.2026 నుండి 11.03.2026 వరకు 3 రోజుల బూట్‌క్యాంప్‌ను కూడా నిర్వహించాము. బూట్‌క్యాంప్‌లో మేము విద్యార్థులకు వివిధ తాజా సాంకేతికతలతో శిక్షణ ఇచ్చాము, ఇది హ్యాకథాన్‌లో ఉపయోగపడుతుంది.

# పేకాట రాయిల్లు పట్టివేత

**మాడుగుల పల్లి మార్చి 13 నేషనలిస్ట్ వాయిస్**

12/3/26 రాత్రి సమయంలో ఆగ మోత్కూర్ శివారులో కొంతమంది పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు వెళ్లి రైడ్ చేయగా అందులో ఇద్దరు వ్యక్తులు పట్టుబడగా మిగతా ఆరు గురు వ్యక్తులు పారిపోయినారు. వారి పేర్లు వరుసగా 1.పిల్లల మధు S/O జానయ్య, 2. అవిరెండ్ల సుదర్శన్ S/o వెంకటయ్య, 3. బంటు సైదులు S/o రాములు, 4. బొడ్డు శ్రీను S/o పిచ్చయ్య, 5. కంకణాల రవి S/o బిక్షశీ, 6. గూడపూరి మనోజ్ S/o దానయ్య, 7. నక్క శంకర్ S/o చంద్రయ్య మరియు 8. వల్లపు దాసు పవన్ S/o మోస (మోశయ్య). అట్టి స్థలం నుండి 2000 రూపాయలు ఒక స్కూటీ మరియు రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని పేకాటలో పాల్గొన్న 8 మంది వ్యక్తుల పైన కేసు నమోదు చేసినట్లు మాడుగుల పల్లి ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు

# సంపాదకీయం

## రాహుల్.. అపరిపక్వ విపక్షనేత !

భారత ప్రజాస్వామ్యంలో విపక్ష నేత అంటే బురదజల్లే నేత అని అర్థం రూఢి అవుతోంది. అధికారంలో ఏ పార్టీ ఉన్నా విపక్షంలో ఉన్నవారు నాలుగు రాళు వేయడం, ఇంత బురద జల్లడం, ప్రభుత్వం ఏం చెబుతుందో తెలుసుకోకుండానే సభనుంచి నిష్క్రమించడం పరిపాటిగా మారింది. సరిగ్గా లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ ఇప్పుడు అదే పాత్రలో ఒదిగి పోయారు. పశ్చిమాసియా యుద్ధంతో ప్రపంచమంతా వణుకుతోంది. అమెరికా, ఇజ్రాయిల్ ఆయుధ బలంతో ఇరాన్‌ను ధ్వంసం చేయడం ద్వారా ప్రపంచంలోని మారుమూల పల్లె కూడా ప్రభావితం అవుతోంది. మనవద్ద గ్యాస్, ఇంధన కొరతలను ఎదుర్కొంటున్నాం. ఇదేమీ మోడీ తెచ్చుకున్న విపత్తు కాదు. లేదా కావాలని కోరుకున్నదీ కాదు. అధికారంలో కాంగ్రెస్ ఉండివుంటే ఇంతకన్నా దారుణంగా ఉండేది. ఎందుకంటే బిజెపి అధికారంలోకి వచ్చిన తరవాతనే క్రూడాయిల్ దిగుమతి పెరిగింది. ఇంధన సామర్థ్యం పెరిగింది. దేశంలో రిఫనరీల సామర్థ్యం పెంచి వ్యాపారం చేసుకునే స్థాయికి ఎదగింది. గ్యాస్ అందరికీ అందుబాటులోకి వచ్చింది. మారుమూల పల్లెలకు సైతం గ్యాస్ చేరుతోంది. ఇతర దేశాలకు కూడా ఇంధనం సరఫరా చేసే స్థాయికి భారత్ ఎదిగింది. వివిధ దేశాలతో సత్సంబంధాలే ఇందుకు నిదర్శనం. ఇంత సంక్షోభంలోనూ ఇరాన్ మనపట్ల సానుకూలంగా ఉందంటే, మనం అనుసరిస్తున్న విదేశాంగ విధానమే కారణం. రాహుల్ చెప్పటినట్లు నడుచుకుంటే దేశం ఏనాడో భ్రష్టు పట్టిపోయేది. ఇకపోతే ఈ సంక్షోభంలోనూ మనం బంగ్లాదేశ్‌కు ఇంధనం సరఫరా చేయగలి గాం. అయితే ఇవేవీ గమనించకుండా పార్లమెంటులో రాహుల్ చేసిన ప్రసంగం చిన్నపిల్లవాడికన్నా అధ్వాన్నంగా ఉంది. విపక్షనేతకు సమస్యలు, పరిస్థితులు తెలిసి ఉండాలి. కానీ దేశంలో ప్రస్తుతం నెలకొన్న వంట గ్యాస్ కొరతకు, ఎప్‌స్టిన్ ఫైల్స్‌లో పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి పేరు ఉండడానికి సంబంధం ఉందంటూ విపక్షనేత రాహుల్ గాంధీ లోక్‌సభలో గురువారం చేసిన ఆరోపణలు ఆయన అజ్ఞానానికి నిదర్శనంగా చూడాలి. రాజకీయ పరిపక్వత లేని నేత విపక్ష నేతగా ఉన్నందుకు సిగ్గుపడాలి. పశ్చిమాసియా లో జరుగుతున్న యుద్ధం కారణంగా వంట గ్యాస్ కొరత ఏర్పడింది. అయినా కేంద్రం దానిని మానిటర్ చేస్తోంది. ఇంధన భద్రతపై ప్రభుత్వం రాజీ పడినందువల్లనే ఈ పరిస్థితి తలెత్తిందని రాహుల్ చేసిన విమర్శలు దేశం పట్ల ఆయనకున్న అవగాహన ఇదేనని అర్థం చేసుకోవాలి. దేశ ఇంధన అవసరాలపై అమెరికా ఆంక్షలు విధించే స్థితికి తీసుకొచ్చిందని దుయ్యబట్టారు. మనం ఆయిల్‌ను ఎవరి నుంచి కొనుగోలు చేయాలి, గ్యాస్‌ను ఎక్కడి నుంచి తీసుకురావాలి అన్న నిర్ణయాలను అమెరికాకు విడిచిపెట్టాం అనడంలో అర్థం లేదు. విదేశాల నుంచి వాణిజ్యానికి కూడా కొన్ని పరిమితులు ఉంటాయి. రష్యా నుంచి ఆయిల్ కొనాలా, వద్దా అన్నది కూడా వాణిజ్య ఒపపందాలకు ముడిపడి ఉన్న అంశం. ఈ మాత్రం తెలియని వ్యక్తి విపక్ష నేతగా ఎలా ఉంటున్నారో ప్రజలు తెలుసుకోవాలి. ఇకపోతే మాట్లాడేదంతా మాట్లాడిన అన్నా చెల్లెళ్లు రాహుల్, ప్రియాంకలు ప్రభుత్వం సమాధానం ఇచ్చే వరకు వేచి చూడకుండా సభ నుంచి నిష్క్రమించారు. ఇది చాలు..వారు ఎంత చిత్తశుద్ధిగా ఉన్నారో తెలియడానికి. బయటకు వెళ్లి ధర్నాలు చేయడం తప్ప రాహుల్‌కు తెలిసిందేమీ లేదు. ఇదంతా ఒక ఎత్తయితే ఇరాన్ మన దేశం పట్ల చాలా సానుకూలంగా ఉండడంతో తొలి చమురు నౌక భారత్ చేరుకోగలిగింది. అలాగే రష్యా నుంచి మనం ఇంధన దిగుమతులకు అమెరికా తలూపింది. ఇవన్నీ కూడా విదేశాంగ నీతిలో ఓ భాగం. ఇకపోతే ఈ యుద్ధం ఎప్పటికి ముగుస్తుందో తెలియదు. అందువల్ల దేశంలో ఉన్న ఇంధన వనరులను జాగ్రత్తగా వాడుకోవాల్సిందే. తమ దేశంపై అమెరికా, ఇజ్రాయిల్ అక్రమంగా సాగిస్తున్న యుద్ధానికి సహకరిస్తున్న స్థావరాలను మూసివేయల్సిందిగా పొరుగున గల గల్ఫ్ అరబ్ దేశాలను ఇరాన్ సుప్రీం నేత ఆయతుల్లా ముజ్తబా ఖమేనీ కోరారు. లేనిపక్షంలో వాటిపై దాడులు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఇరాన్ సుప్రీంనేతగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా అమెరికా, ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణహోమంపై తీవ్రంగానే స్పందించారు. పూర్తిగా సాధించేవరకు ప్రతీకారానికి ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించారు. కీలకమైన హార్మూజ్ జలసంధిని గురువారం కూడా మూసివేయాలని ఆదేశించారు. ఇంత జరుగుతున్న ట్రంప్ ఇంకా తన వంకర బుద్ధిని మార్చుకోవడం లేదు. ముడి చమురు ధరల కన్నా కూడా ఇస్లామిక్ రిపబ్లిక్ 'దుష్ట సామ్రాజ్యాన్ని' నిలువరించడమే తమకు మరింత ముఖ్యమని ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఆయన దుర్మార్గాన్ని బయటపెడుతున్నాయి. చమురు ద్వారా లాభాలు ఆర్జించడం కన్నా ఇరాన్ అణ్వాయుధాలను సమకూర్చుకోకుండా అడ్డుకోవాలన్నదే ప్రాధాన్యత అని చెప్పారు. ఇరాన్ అణుశక్తిని సమకూర్చుకోవడాన్ని అనుమతించేది లేదంటూ వ్యాఖ్యానించారు. 'పని పూర్తి చేయాలని' అమెరికా కృతనిశ్చయంతో ఉన్నదని ట్రంప్ తెలిపారు. యుద్ధంలో సమర్ధవంతంగా విజయాన్ని సాధించామని, అయినప్పటికీ సైనిక చర్యలు కొనసాగుతాయని ఆయన అన్నారు. అయితే తాను ఎప్పుడు అనుకుంటే అప్పుడే యుద్ధం ముగుస్తుం దంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనను ఇరాన్ తిప్పికొట్టింది. యుద్ధం ముగింపుపై నిర్ణయం తీసుకోవాల్సింది తామేనని స్పష్టం చేసింది. యుద్ధాన్ని ముగించేందుకు మూడు షరతులు విధించింది. ఇరాన్ సార్వభౌమాధికారాన్ని, చట్టబద్ధమైన హక్కులను గుర్తించాలని, నష్టపరిహారం చెల్లించా లని, భవిష్యత్తులో ఎలాంటి దురాక్రమణలు జరగకుండా అంతర్జాతీయ సమాజం హామీ ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఆ మూడు షరతులు నెరవేరుస్తామని హామీ ఇస్తేనే యుద్ధాన్ని ముగిస్తామని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అందువల్ల ఇప్పట్లో అ కుంపటి చల్లారదని తేలిపోయింది. మనవరకు మనం ఇంధన అవసరాలు తీర్చుకోవడం ముఖ్యం. దేశంలో ఇంధన సంక్షోభ పెచ్చరిల్లుతున్న సమయంలో భారత్‌కు పెద్ద ఊరట లభించింది. భారత్ పతాకంతో ఉన్న నౌకలను హర్మూజ్ జలసంధిని దాటేందుకు ఇరాన్ అనుమతించింది. భారత్, ఇరాన్ విదేశాంగ మంత్రులు జైశంకర్, అబ్బాస్ అరాగ్చీ ఫోన్లో మాట్లాడిన అనంతరం మన దేశానికి ఈ ఉపశమనం దక్కింది. పుష్పక్, పరిమళ్ అనే రెండు భారతీయ నౌకలు క్షేమంగా హర్మూజ్ జలసంధిని దాటాయి. ఇంకా ఇలాంటి ప్రయత్నాలు ఉండనున్నాయి. ఇది ఓ రకంగా మనం అనుసరిస్తున్న విదేశాంగ విధాన విజయానికి సూచిక.

# ఈరాష్ట్రానికి ముఖ్యమంత్రి అయి శక్తి కవితక్కకే ఉంది

తెలంగాణలో ప్రతిపక్షం పాలక పక్షంతో ఒకటే

వెలుగుమట్ల బాధితులకు న్యాయం ఘనత కవితక్కదే.

కరీంనగర్ లో ఘనంగా కవితక్క జన్మదిన వేడుకలు.

గుంజపడుగు హరిప్రసాద్.జిల్లా అధ్యక్షుడు తెలంగాణ జాగృతి కరీంనగర్




**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

లికరీంనగర్ లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క జన్మదినం వేడుకలలో ఘనంగా జరిగినాయి ముందుగా మార్కెట్ లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కవితక్కసాక పేరు మీద అర్చన కార్యక్రమం చేయడం జరిగింది. బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు రమేష్ ఆద్వర్యంలో పేదలకు అల్పాహారం వితరణతోపాటు. జిల్లా సీనియర్ నాయకుడు రంగరవేణి లక్ష్మణ్ ఆద్వర్యంలో స్థానిక తెలంగాణ చౌక్ లో బారీ కేక్ కటింగ్ మరియు స్వీట్స్ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. అదేవిధంగా జిల్లా మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు అక్కం శివరాణి ఆద్వర్యంలో బిట్ వద్ద గల వృద్ధుల ఆశ్రమంలో పండ్ల పంపిణీ కార్యక్రమంతో పాటు. జిల్లా సీనియర్ నాయకుడు బసవేణి రాజేందర్ ఆద్వర్యంలో వీరబ్రహ్మేంద్రస్వామి అనాథ వృద్దుల ఆశ్రమంలో పండ్లు పంపిణీ కార్యక్రమం ఎర్పాటు చేయడం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి, జిల్లా నాయకులు గుండేటి తిరుపతి ఆద్వర్యంలో స్పదంన వృద్దుల అనాథ ఆశ్రమంలో అన్నధనం కార్యక్రమం చేయడం జరిగింది ఈ సందర్భంగా జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ సామాజిక తెలంగాణ లక్ష్యంగా, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడి కొట్లాడుతున్న కవితక్క అక్క గారి జన్మదిన వేడుకలను ప్రజల మధ్యలో జరుపుకోవడం చాలా సంతోషకరమైన విషయం కవితక్క గారు ఉన్నతమైన శిఖరాలకు ఎదిగి పేద ప్రజలకు బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవలు చెయ్యాలని భగవంతుడు వారికి అటువంటి శక్తిని ప్రసాదించాలని కోరారు ఈ రాష్ట్రంలో ప్రతిపక్షం పాలక వర్గం రెండు ఒకటై పరిపాలన చేస్తున్నాయి అందుకే వెలుగుమట్లలో కాంగ్రెస్ బిఆర్ఎస్ ఒకటే విధంగా అలోచనతో ఉన్నాయని చెప్పడానికి వెలుగుమట్ల బాధితుల కోసం వారు ఒక్క మాట కుడా మాట్లాడలేదు కానీ కవితక్క వారితో కలిసి చేసిన ఉద్యమ ఫలితం వారిని ప్రభుత్వం గుర్తించిందని వారు అన్నారు. కవితక్క ఇలాంటి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను అని అన్నారు ఇందులో జిల్లా జాగృతి నాయకులు చంటి శ్రీనివాస్, గాలిపల్లి రత్నాకర్ చారి, జంగ అపర్ణ, పిన్నింటి సంగీత రెడ్డి, గర్శకుర్తి విద్యాసాగర్, వీణ సల్మ, పోన్నం శిరిష, అంజలి, పుసాల పవన్, లంక మనోజ్, మహమ్మద్ హుస్సేన్, వీణ యాకుబ్, రంగరవేణి అకాష్, హుస్నాబాద్ రాజ్ కుమార్, నవ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బందులు లేకుండా గ్యాస్ సిలిండర్ల నిల్వలు

## రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి




**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్రంలో ఎల్ పి జి సిలిండర్ల నిల్వలు అందుబాటులో ఉన్నాయని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్ ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాలు, వ్యవసాయ, నీటిపారుదల, సంబంధిత శాఖల అధికారులతో ఎల్ పి జి సిలిండర్ల నిల్వలు, సాగునీటి ప్రాజెక్టులలో నీటి నిల్వలు, రబీ పంటల సాగు, ధాన్యం కొనుగోలు కార్యచరణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. లికరీంనగర్ కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఈ కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో గ్యాస్ సిలిండర్ల కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అధికారులు ఆయిల్ కంపెనీలలో ప్రతిరోజు సమీక్షించాలని తెలిపారు. జిల్లా స్థాయిలో ఎల్ పి.జి డీలర్లతో సమావేశం నిర్వహించి జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసి ప్రతిరోజు సమీక్షించాలని తెలిపారు. రాష్ట్రంలోని ప్రాజెక్టులలో సాగునీటికి, త్రాగునీటికి సరిపడా నీటి నిల్వలు ఉన్నాయని, సక్రమంగా వినియోగించుకునేలా కార్యచరణ రూపొందించాలని తెలిపారు. రబీ పంటల సాగులో భాగంగా వరి, మొక్కజొన్న, కూరగాయల పంటలు సాగు చేస్తున్నారని, ఈ క్రమంలో రైతులకు ఇబ్బందులు లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో పంట మార్పిడి విధానంలో భాగంగా వాణిజ్య, ప్రత్యామ్నాయ పంటల సాగు, ఆయిల్ ఫామ్ సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని, ఆ దిశగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులకు పంటల సాగుకు అవసరమైన మెలకువలను అందించి పంట దిగుబడి పెంపొందించేలా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఎల్ పి జి సిలిండర్లపై మీడియాలో వచ్చే ప్రతికూల వార్తలపై జిల్లాల కలెక్టర్లు వెంటనే స్పందించాలని తెలిపారు. రబీ సీజన్ ధాన్యం కొనుగోలుపై ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, అవసరమైన గోనె సంచుల నిల్వలు, గోదాముల వివరాలు సమర్పించాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో శాఖల వారీగా చేపట్టే కార్యక్రమాలపై ప్రతిరోజు సమీక్షించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కరీంనగర్ కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగరావు, పౌరసరఫరాల సంస్థ డిఎం రజనీకాంత్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి - సిర్సపల్లి డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను రద్దు చేయాలి

మున్సిపల్ పాలకమండలి తీర్మానం చేయాలని ప్రజా సంఘాల డిమాండ్

మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని గారికి వినతి పత్రం అందజేత




**హుజూరాబాద్, మార్చి 13 నేషనలిస్ట్ వాయిస్**

హుజూరాబాద్ పట్టణ శివారులోని కొత్తపల్లి - సిర్సపల్లి ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ ఆలోచనను విరమించుకోవాలని, దీనిపై మున్సిపల్ పాలకమండలి తక్షణమే రద్దు తీర్మానం చేయాలని వివిధ ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని గారిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. గతంలో హనుమకొండ జిల్లా మడికొండలో ఏర్పాటు చేయాలనుకున్న డంపింగ్ యార్డ్‌ను అక్కడి ప్రజల వ్యతిరేకత కారణంగా నిలిపివేసి, ఇప్పుడు హుజూరాబాద్ శివారు ప్రాంతాలకు తరలించాలని ప్రభుత్వం చూస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం తెచ్చిన ఈ ప్రతిపాదనను ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తూ టెండర్లకు ఆహ్వానిస్తున్నట్లు సమాచారం ఉందని వారు పేర్కొన్నారు.

**డంపింగ్ యార్డ్ వల్ల కలిగే నష్టాలు:**

కొత్తపల్లి, సిర్సపల్లి మరియు చుట్టుపక్కల గ్రామాల్లోని వ్యవసాయ భూములు కలుషితమై రైతులు తీవ్రంగా నష్టపోతారు. వ్యర్థాల వల్ల భయంకరమైన దుర్వాసన రావడమే కాకుండా, ప్రజలు అనేక రకాల దీర్ఘకాలిక రోగాల బారిన పడే ప్రమాదం ఉంది.. భూగర్భ జలాలు కలుషితమై హుజూరాబాద్ ప్రాంతం భవిష్యత్తులో ఎడారిగా మారే అవకాశం ఉంది. ప్రజల ఆరోగ్యాన్ని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ పాలకమండలి సమావేశంలో ఈ డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేయాలని వారు కోరారు. ఆ తీర్మాన నివేదికను వెంటనే ప్రభుత్వానికి పంపి, ఈ ప్రయత్నాన్ని నిలిపివేయించేలా ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పల్కల ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం, గూడూరు స్వామి రెడ్డి, మచ్చ సమిరెడ్డి, తునికి సమ్మయ్య, మట్టెడ ప్రకాష్, సహదేవ్ భద్రయ్య, బిక్షపతి, సతీష్ స్వామి, వేల్పుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లానేషనలిస్ట్ వాయిస్‌ప్రతినిధి మార్చి 13.**

కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాలు, వైద్య సిబ్బంది పనితీరు, ఔషధాల లభ్యత, పరిశుభ్రత తదితర అంశాలను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలోని ఔషధాల నిల్వ గదిని సందర్శించి అక్కడ నిల్వ ఉంచిన మందుల స్టాక్‌ను పరిశీలించారు. మందులపై ఉన్న ఎక్స్‌పైరీ తేదీలను స్వయంగా తనిఖీ చేసి గడువు ముగిసిన మందులు ఎట్టి పరిస్థితుల్లోనూ రోగులకు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అవసరమైన అన్ని రకాల మందులు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం అవుట్ పేషంట్ విభాగాన్ని సందర్శించిన కలెక్టర్ రిజిస్ట్రేషన్ కౌంటర్ వద్ద ఏర్పాటు చేసిన క్యూ లైన్లను పరిశీలించారు. ప్రతిరోజు ఆసుపత్రికి ఎంతమంది ఓపి రోగులు వస్తున్నారు అనే విషయాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రోగులు ఎక్కువసేపు వేచి ఉండకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఓపి విభాగంలో క్యూ లైన్లో ఉన్న రోగులతో కలెక్టర్ మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైతే వెంటనే ఆసుపత్రి అధికారుల దృష్టికి తీసుకురావాలని రోగులకు సూచించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సమయానికి వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బంది కట్టుబడి పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన అన్ని రకాల మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని, ఔషధాల కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటిస్తూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో సూపరింటెంట్ డాక్టర్ రమేష్ ఆర్ సి ఓ డాక్టర్ చైతన్య,వైద్యులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో మొల్లమాంబకు నివాళులు

## - రోగులకు పండ్ల పంపిణీ

**నేషనలిస్ట్ వాయిస్ఆలేరు మండలం మార్చి 13**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆలేరు మండల కేంద్రంలో ప్రముఖ తెలుగు కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలను కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఆలేరు మండల అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో సంఘ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొని మొదటగా ఆలేరు బస్టాండ్ ముందు మొల్లమాంబ చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆమె తెలుగు సాహిత్యానికి అందించిన విశేష సేవలను స్మరించుకుంటూ ఆమె రచనలు,సామాజిక ఆలోచనలను కొనియాడారు.మొల్లమాంబ తెలుగు భాషాభివృద్ధికి చేసిన కృషి నేటి తరం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు.అనంతరం ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేసి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.రోగుల ఆరోగ్యం మెరుగుపడాలని ఆకాంక్షిస్తూ సంఘం సభ్యులు వారికి ధైర్యం చెప్పి పరామర్శించారు.ఈ సేవా కార్యక్రమం పట్ల స్థానిక ప్రజలు ప్రశంసలు వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కుమ్మరి సంఘం ఆలేరు మండల అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.సమాజ సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధరి పరమేశ్వర్,జిల్లా మీడియా విభాగం అధ్యక్షులు గంగదారి శ్రావణ్ కుమార్,మండల ప్రధాన కార్యదర్శి జీవిలకపల్లి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు శనిగరం హరీష్,కొరుటూరి బిక్షపతి,గంగాధరి ఇస్తారి,కొరుటూరి బాలరాజు,గంగాధరి సత్తయ్య,కొరుటూరి నరసింహులు,కట్కూరి సిద్ధులు,గంగాధరి సాయికిరణ్,తాడూరి భాస్కర్,కొరుటూరి ఉపేందర్,గంగాధరి మహేందర్,గ్రామ అధ్యక్షులు గంగాధరి పరమేష్,శనిగరం రవీందర్,తాడూరి గణేష్,నిడిగొండ ఆంజనేయులు,గంగాధరి శ్రీనివాస్,కట్కూరి బాలస్వామి,కొరుటూరి శ్రీనివాస్,కట్కూరి రవి,తేరాల సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.



# చండూరు సెంటర్లో ఆస్పిరేషనల్ టాయిలెట్ల కు ఏర్పాట్లు

## - మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులకు హెల్త్ క్యాంప్ - పారిశుద్ధ్య కార్మికులకు పిపిఈ కిట్లు, సబ్బుల పంపిణీ

**నేషనలిస్ట్ వాయిస్చండూరు మండలం మార్చి 13**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపడుతున్న "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమములో భాగంగా శుక్రవారం నల్గొండ జిల్లా చండూరు మున్సిపల్ కేంద్రాల్లో,పట్టణ ప్రజలకు, అవసరాల నిమిత్తం ఇతర గ్రామాల నుండి వచ్చే ప్రజల సౌకర్యార్థం కొత్త అస్పిరేషనల్ టాయిలెట్ ను మెయిన్ సెంటర్ నందు నిర్మాణముకు ప్రారంభోత్సవం చేయడం జరిగింది.తదుపరి పారిశుధ్య సిబ్బంది,ఆఫీస్ సిబ్బందికి స్థానిక గెస్ట్ హౌస్ నందు హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది మున్సిపల్ ఆఫీస్ నందు పారిశుధ్య సిబ్బందికి పి పి ఈ కిట్లు,సబ్బులు పంపిణి కార్యక్రమములు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు,మున్సిపల్ కమీషనర్ ఎల్. మల్లేశం, పాలకవర్గం అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అదేవిధంగా సాయిబాబా దేవాలయం వద్ద బస్టాండ్ దగ్గర ఉన్న వాటర్ ట్యాంకులను శుభ్రం చేయడం జరిగినది.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యచరణలో భాగంగా ప్రతి కార్యక్రమాన్ని విధిగా నిర్వహిస్తున్నామని, అద్భుతమైనటువంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. వివిధ గ్రామాల నుండి వస్తున్న ప్రజల అవసరాల మేరకు చండూరు సెంటర్లో కొత్త ఆస్పిరేషన్ టాయిలెట్లను నిర్మిస్తున్నామని,అదేవిధంగా త్వరలో బస్సు షెల్టర్ ను ఏర్పాటు చేస్తామని అన్నారు. మున్సిపాలిటీలోని పారిశుధ్య కార్మికులందరూ ఆరోగ్యంగా ఉండాలని,వారి ఆరోగ్యం కోసమే హెల్త్ క్యాంప్ ను నిర్వహించామని తెలిపారు.కార్యక్రమములలో వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డా. రాజు,కౌన్సిల్ సభ్యులు తేలుకుంట్ల రాజకుమారి, బుషిపాక వాసు,సామ సుజాత, జెల్ల ధనమ్మ,కోన్రెడ్డి మధు,కోడి సుష్మవెంకన్న, కలిమికొండ పారిజాత,కటకం రమేష్,వార్డు ఆఫీసర్స్ రాములు,సాయి రామ్,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం.అరవింద్ రెడ్డి, ఆశ వర్కర్లు,ఏఎన్ఎం లు, పారిశుధ్య సిబ్బంది,బిల్ కలెక్టర్స్,వాటర్ లైన్ మెన్స్, ఎలక్ట్రిషియన్స్, కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.







# నేటి నుంచి 10వ తరగతి వార్షిక పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ అల్ ది బెస్ట్

## - గామ సర్పంచ్ బోయిన వేణు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 13**


నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలోని ఉన్నత పాఠశాలను గ్రామ సర్పంచ్ బోయిన వేణు.సందర్శించి విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ చేశారు...అనంతరం వారు మాట్లాడుతూ రేపటి నుంచి 10వ తరగతి వార్షిక పరీక్షలు రాస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు హార్దిక శుభాకాంక్షలు..ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా, ధైర్యంగా,ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి.విద్యార్థుల శ్రమకు తగిన ఫలితాలు దక్కాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను..మంచి మార్కులతో పాస్ అయి గ్రామానికి మంచి పేరును తీసుకు రావాలన్నారు.. మరొక సారి విద్యార్థులందరికీ అల్ ది బెస్ట్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుంతరమోని నాగార్జున, సత్యనారాయణ, జి.రాజు,బి. నాగేశ్వరరావు,పి. నాగేశ్వరరావు,తిరుమల ప్రసాద్,నాగరాజు మరియు విద్యార్థులు పాల్గొన్నారు...



# పెంచిన పెట్రోల్,గ్యాస్ ధరలు తగ్గించాలని ఈ నెల 16న అన్ని మండలాల్లో సిపిఐ ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## - సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సామాన్య ప్రజలపై భారం వేసేందుకు పెట్రోల్ వంటగ్యాస్ ధరలు పెంచిందని, పెంచిన ధరలు తగ్గించాలని రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 16న సిపిఐ ఆధ్వర్యంలో అన్ని మండల కేంద్రాల్లో జరిగే నిరసన కార్యక్రమాలను ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ప్రపంచంలో అగ్ర రాజ్యమని చెప్పుకునే సామ్రాజ్యవాద దేశమైన అమెరికా ఇజ్రాయిల్,ఇరాన్ పై దాడులు చేయడం మూలంగా దాని ప్రభావం ప్రపంచంలోని అన్ని దేశాలపై పడుతుందని, ప్రధానంగా ఆహార కొరత,ఆయిల్ కొరత ఏర్పడుతుందని,అంతర్జాతీయ స్థాయిలో సంక్షోభం ఏర్పడుతుందని,భారత దేశానికి పెట్రోల్,డీజిల్ దిగుమతులు తగ్గే ప్రమాదం ఉందని దాన్నీ దృష్టిలో పెట్టుకొని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెట్రోల్,డీజిల్ ధరలు,వంట గ్యాస్ ధరలు పెంచి సామాన్య పేద,మధ్యతరగతి ప్రజలపై పెను భారం మోపుతుందని,ఇప్పటికే పెట్రోల్,వంట గ్యాస్ కొరత ఏర్పడిందని తక్షణమే కేంద్ర ప్రభుత్వం ధరలు తగ్గించాలని ఈ నెల 16న సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లో నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తుందని, కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో జరిగే నిరసన కార్యక్రమాలలో ప్రజలు, సిపిఐ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని,కరీంనగర్ లో జరిగే కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నేత,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పాల్గొంటారని పంజాల శ్రీనివాస్ తెలిపారు.

# వేములవాడ అర్బన్ మండలం చంద్రగిరిలో రైతుకు పరిహారం

**నేషనలిస్ట్ వాయిస్జిల్లా ప్రతినిధి మార్చి 13**

వేములవాడ అర్బన్ మండలం చంద్రగిరి గ్రామానికి చెందిన గుండం నర్సయ్యకు చెందిన గేదె కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు విద్యుత్ గాతానికి గురై మృతి చెందింది. ఈ నేపథ్యంలో బాధిత రైతుకు సెస్ డైరెక్టర్ రేగులపాటి చరణ్ రావు ఆధ్వర్యంలో రూ.40,000ల పరిహార చెక్కును ఈ రోజు అందజేశారు.ఈ కార్యక్రమంలో చంద్రగిరి గ్రామ సర్పంచ్ ముత్త సంజన మహేష్, ఉపసర్పంచ్ ఈర్నాల రాజు, ఏఈ శ్రీనివాస్ రెడ్డి, గుండం దేవయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# గుండ్రపల్లిలో ఎన్ ఎస్ ఎస్ శిబిరం

**నేషనలిస్ట్ వాయిస్చండూరు మండలం మార్చి 13**

నల్గొండ జిల్లా చండూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి ఎన్ ఎస్ ఎస్ శిబిరంలో భాగంగా చండూరు మండలం గుండ్రపల్లి గ్రామంలో ప్రజలకు పచ్చదనం పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గన్ శ్యామ్,పిఓ డాక్టర్ ఐతరాజు శ్రీనివాస్, గుండ్రపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, కళాశాల సిబ్బంది బాలసైదులు, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు,పద్మజ, జ్యోతి, సునీత,ప్రమీల, సంధ్య, వెంకన్న తో పాటు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.







# ఏప్రిల్ 1 నుండి అమలయ్యే 4 లేబర్ కోడ్ లు కార్మిక వర్గానికి ఉరితాళ్లు కానున్నాయి

## - పగడాల శివ,పీ వై ఎల్ జిల్లా కోశాధికారి

**నేషనలిస్ట్ వాయిస్యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 13**

2026 ఏప్రిల్ 01 తేదీ నుండి బీ జే పీ మోడీ ప్రజా,కార్మిక,రైతు వ్యతిరేక ప్రభుత్వం అమలు చేయనున్న 4 లేబర్ కోడ్ లు కార్మిక వర్గానికి ఉరితాళ్ళుగా మారి,దేశ కార్మిక వర్గానికి మరణ శాసనమై కార్మికుల జీవితాలను సర్వనాశనం చేస్తాయని,కనుక ఈ 4 లేబర్ కోడ్ లను కార్మిక వర్గం నిర్బంధంగా తోచిపుచ్చాలని పీ వై ఎల్ జిల్లా కోశాధికారి పగడాల శివ పిలుపు నిచ్చారు.శుక్రవారం పోచంపల్లి కేజీబీవీ లో తెలంగాణ ప్రగతిశీల నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ (ఐ ఎఫ్ టి యు)మార్చ్ 16 న జిల్లా కలెక్టరేట్ ముందు,మార్చ్ 23 హైదరాబాద్ లేబర్ కమిషనరేట్ ముందు జరిగే ధర్నా ల పోస్టర్ లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ,లేబర్ కోడ్ లలో కార్మికుల వేతనాలు,పని పరిస్థితులు,జీవన ప్రమాణాలు, సౌకర్యవంతమైన జీవితానిచ్చే అంశాలు ఏమైనా ఉన్నాయా అంటే భూతద్దంలో పెట్టి వెతికినప్పటికి కనపడవని,కార్మికులను కట్టు బానిసలుగా చేసి శ్రమను దోచుకోవడమే ఈ 4 లేబర్ కోడ్ ల,యాజమాన్యాల ఉద్దేశ్యం అని స్పష్టం చేశారు.మార్చ్ 16 న యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు,దేశ స్వాతంత్ర్యం,సమానత్వం,ప్రజాస్వామ్యం,దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి వీరమరణం పొందిన కామ్రేడ్ షాహిద్ భగత్ సింగ్,కామ్రేడ్ రాజగురు,కామ్రేడ్ సుఖ్ దేవ్ వర్ధంతి రోజైన మార్చ్ 23 న హైదరాబాద్ లేబర్ కమిషనరేట్ ముందు జరిగే ధర్నాలలో అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డి.లక్ష్మి,ఎస్.లావణ్య, జి.హైమావతి రాజేశ్వరి,ఏ లక్ష్మమ్మ జి.గిరిజ, నాగమణి,శోభ,పోతగల నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# పెద్ద తుప్రా గ్రామంలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలి

## - ఎంపీడీవో మున్నికి ఫిర్యాదు చేసిన గ్రామస్తులు.

**శంషాబాద్. మార్చ్ 13. నేషనలిస్ట్ వాయిస్.**

శంషాబాద్ మండలంలోని పెద్దతూప్రా గ్రామంలో సర్వేనెంబర్ 184 లో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరుతూ చిటికెల రమేష్ శంషాబాద్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి మున్ని కి ఫిర్యాదు చేశారు. 184 సర్వే నెంబర్లు ఉన్న భూమిని దయాధులు పంచుకోవడం జరిగిందని అయితే చిటికెల రవీందర్ అనే వ్యక్తి తమకు సంబంధించిన స్థలంలో అక్రమంగా నిర్మాణాన్ని చేపట్టాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ స్థలాన్ని ఆక్రమించి నిర్మిస్తూ ఉండడంతో అడ్డు చెప్పిన తమపై విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డాడని అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకుని అనుమతి లేకుండా చేపడుతున్న గృహనిర్మాణాన్ని వెంటనే ఆపివేయాలని ఫిర్యాదు చేశారు. మహిళలు అని కూడా చూడకుండా దాడికి పాల్పడిన చిటికెల రవీందర్. చిటికెల రాజు. చిటికెల సతీష్. చిటికెల శివయ్య పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎంపీడీవో మున్నికి ఫిర్యాదు చేసిన వారిలో చిటికెల అనిత. చిటికల యాదయ్య. లక్ష్మయ్య. శేఖర్. మల్లేష్. నరసింహ. రమేష్. శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



# కార్మికులకు రక్త పరీక్ష పేరిట చర్యలను మానుకోవాలి

**నేషనలిస్ట్ వాయిస్‌జిల్లా ప్రతినిధి మార్చి 13**

లేబర్ వెల్ఫేర్ సంక్షేమ బోర్డును ప్రభుత్వ ఆధీనంలోనే నడిచే విధంగా చర్యలు తీసుకోవాలి. ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలను రద్దు చేయాలి.జిల్లా భవన నిర్మాణ యూనియన్, సీఐటీయూ డిమాండ్.రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిఐటియు భవన నిర్మాణ యూనియన్, ఆధ్వర్యంలో,ధర్నా చేపట్టడం జరిగింది. తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద మరణానికి రూ. 10 లక్షలు, సహజ మరణానికి 2,లక్షలకు పెంచుతూ శాశ్వత, పాక్షిక అంగవైకల్యం ఈ నాలుగు స్కీం లను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 12, జూలై తేదీ, 22/7/2025, విడుదల చేసింది. జీవో విడుదల చేసిన రెండు రోజులకే ప్రైవేటు బీమా కంపెనీలైన క్రెడిట్ యాక్సిస్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీకి 250 కోట్లు, ఏర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీకి 94 కోట్లు, ట్రయిల్,బ్లేజర్ అనే బ్రోకర్ సంస్థ ద్వారా 346 కోట్లు ప్రైవేట్ బీమా కంపెనీలకు అక్రమంగా బదిలీ చేశారు. 1996 భవన నిర్మాణ కార్మికుల కేంద్రం చట్టం నిబంధనలకు విరుద్ధంగా ఇవ్వడం అనేది సిఐటియు దుర్మార్గ చర్యగ భావిస్తుంది. కార్మికులకు అవసరం లేని సిఎస్సి సంస్థ హెల్త్ టెస్టులు పేరున బోర్డు నిధులను దుబారా చేస్తున్నారు. తక్షణమే సిఎస్సి హెల్త్ టెస్టులను రద్దుచేసి కార్మికులకు హెల్త్ కార్డులు ఇవ్వాలి. కావున ప్రభుత్వం వెంటనే జీవో నెంబర్ 12 ను సవరించి ఇన్సూరెన్స్ కంపెనీలకు కాకుండా ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలి. అక్రమంగా బీమా కంపెనీలకు ఇచ్చిన 346 కోట్లు బోర్డులో జమ చేయాలి. పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్ కు నిధులు వెంటనే విడుదల చేయాలి. రెన్యూవల్ కానీ 13 లక్షల మంది కార్మికులకు బోర్డు కార్డులను యుద్ధ ప్రాతిపదికన రెన్యువల్ చేయాలని, అలాగే కార్మికులను రక్త పరీక్షల పేరిట భయభ్రాంతులకు గురి చేసే దోపిడిని అరికట్టాలి. లేబర్ వెల్ఫేర్ సంక్షేమ బోర్డు కార్మిక శాఖ అధికారులను, మరియు,ప్రభుత్వాన్ని కోరుతున్నాం. జీవో



నెంబర్ 12 సవరించి వెల్ఫేర్ బోర్డు ద్వారానే కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించాలి. సహజ మరణానికి నష్టపరిహారం 2 లక్షల నుండి 5 లక్షల పెంచాలి. అక్రమంగా వెల్ఫేర్ బోర్డు నిధులు 346 కోట్లు ప్రైవేటు భీమా కంపెనీలకు ఇచ్చిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. వెల్ఫేర్ బోర్డు పెండింగ్ క్లెయిమ్స్,వెంటనే నిధులు విడుదల చేయాలి.60 సంవత్సరాలు పైబడిన కార్మికులకు పెన్షన్, పిల్లల చదువులకు స్కాలర్షిప్లు, గృహవసతి, అడ్డాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి. వెల్ఫర్ బోర్డు అడ్వైజర్ కమిటీ వెంటనే నియమించాలి.. 2009 నుండి రెన్యువల్ కానీ 12 లక్షలు పైగా ఉన్న లేబర్ కార్డులను యుద్ధ ప్రాతిపదికన వెంటనే రెన్యువల్ చేయాలి. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు భవన నిర్మాణం యూనియన్ కార్యదర్శి ఎగమటి ఎల్లారెడ్డి, అధ్యక్షులు గీస బిక్షపతి, ఉపాధ్యక్షులు గురిజాల శ్రీధర్, కోల శ్రీనివాస్, కోశాధికారి, సావన్ పెల్లి ప్రభాకర్, సంఘం దేవయ్య, మరియు బంక లలిత, బాలవ్వ ,లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులు ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించుకోవాలి

**నేషనలిస్ట్ వాయిస్‌జిల్లా ప్రతినిధి మార్చి 13**

ప్రముఖ సైకాలజిస్ట్ కె. పున్నం చందర్ మైండ్ కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్, ఆధ్వర్యంలో వెంకట్రావు నగర్ లోని కార్మికుల కోసం మనోవికాస సదస్సును ప్రముఖ సైకాలజిస్ట్ కె. పున్నం చందర్ నిర్వహించి కార్మికులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి చాలా ముఖ్యమని తెలిపారు. రోజువారీ జీవితంలో సరైన జీవన విధాన మార్పులు చేసుకోవడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని చెప్పారు.పొగ త్రాగడం, మద్యం సేవించడం వంటి చెడు అలవాట్లను పూర్తిగా వదిలేయాలని, శరీరానికి ఉపయోగపడే మంచి ఆహారం తీసుకోవాలని సూచించారు. సమయానికి భోజనం చేయడం, తగిన నిద్ర, ప్రతిరోజూ కొంతసేపు వ్యాయామం, ధ్యానం చేయడం వంటి మంచి అలవాట్లు పెంపొందించుకోవాలని తెలిపారు.లైఫ్ స్టైల్ మేనేజ్‌మెంట్ ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవడంతో పాటు ఆరోగ్యకరమైన జీవితం గడపవచ్చని ఆయన పేర్కొన్నారు. కార్మికులు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం ద్వారా కుటుంబానికి, సమాజానికి ఆదర్శంగా నిలవగలరని అన్నారు.మానసిక సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ సాధారణ వైద్య శాలలోని మైండ్ కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్ లో సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మైండ్ కేర్ సెంటర్ సిబ్బంది కొండ ఉమ, బూర శ్రీమతి, రాపెల్లి లత, పలువురు కార్మికులు పాల్గొని ఆరోగ్యకరమైన జీవన విధానం మరియు లైఫ్ స్టైల్ మేనేజ్‌మెంట్ పై అవగాహన పొందారు.



# టిడిపి ఎంపీల ఫ్లెక్సీ దహనం దుర్మార్గం

## - ఇది పిరికిపందల చర్య - భగ్గు మన్న సిరిసిల్ల తెలుగు తమ్ముళ్లు

రాష్ట్ర విభజనను తెలుగుదేశం పార్టీ ఎప్పుడు వ్యతిరేకించలేదని, విభజన తీరును మాత్రమే తప్పు పట్టిందని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడిన వాక్యలను బిఆర్ఎస్ పార్టీ వక్రీకరించి సెంటిమెంటను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తూ, తెలంగాణను అవమానించారంటూ సిరిసిల్ల పట్టణంలోని నేతన్న చౌక్ వద్ద టీడీపీ ఎంపీల ఫ్లెక్సీని బిఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు దహనం చేసి నిరసన తెలుపడం దుర్మార్గం, ఇది పిరికి పందల చర్య అని దీనిని పూర్తిగా ఖండిస్తున్నానని తెలుగుదేశం పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం తెలుగు తమ్ముళ్లు పలికినారు . లోకసభ స్పీకర్ పై అవిశ్వాస తీర్మానం పై జరిగిన చర్చ సందర్భంగా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర విభజన బిల్లును పార్లమెంట్ తలుపులు మూసివేసి, ప్రత్యక్ష ప్రసారం ఆపేసి బిల్లును లోక సభలో పాస్ చేయడానికి మాత్రమే విమర్శించడం జరిగిందని తెలంగాణను గాని బిఆర్ఎస్ పార్టీని గానీ మా పార్లమెంటరీ నేత ఎక్కడ కించపరిచినట్టు మాట్లాడటం గాని, అవమానపరచలేదన్నారు. ఎప్పుడు మా నాయకుడు చంద్రబాబు నాయుడు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు బాగుండాలని వారు అన్ని రంగాలలో రాణించాలని కోరుకుంటున్నారు. అలాంటప్పుడు టిడిపి ఎంపీలు తెలంగాణ పై విషం కక్కుతున్నారని బిఆర్ఎస్ నాయకులు మతిభ్రమించి మాట్లాడటం సరికాదు అన్నారు. విభజనకు తెలంగాణ ప్రజల ఆకాంక్షలు సాకారం కావాలని తెలుగుదేశం పార్టీ లేఖ ఇచ్చిందని ఆ లేఖ మూలంగానే తెలంగాణ సాకారం అయిందని బి ఆర్ ఎస్ నేతలు గుర్తిస్తే మంచిది. అన్ని పార్టీలు, సబ్బండ వర్గాలు, 1200 పైగా ప్రాణ త్యాగాలు చేసి సంపాదించుకున్న తెలంగాణ ఒక కేసీఆర్ తో సాధ్యం కాలేదు. కనుమరుగు అయి పోతున్న బిఆర్ఎస్ పార్టీ ఉనికి కోసం ప్రాకునాడుతుందని, చచ్చిన పామును బ్రతికించుకునే ప్రయత్నంలో కొట్టుమిట్టాడుతూ ఈ చిల్లర పరులకు పోనుకోవడం మంచిది కాదని, కాస్త తగ్గితే మంచిదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రజలు తెలుగుదేశం పార్టీని ఇప్పటికి ఆదరిస్తున్నారని సంక్షేమం, అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ పెట్టింది పేరు అని, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాల కోసం ఏ పార్టీ ఏమీ చేయలేదని, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే ప్రజలకు న్యాయం జరిగిందని, గ్రామాలు అభివృద్ధి చెందాయని,తెలంగాణలో తెలుగుదేశం పార్టీ మళ్లి




అధికారంలోకి రావాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని అలాంటప్పుడు తెలుగుదేశం పార్టీని తెలంగాణలో ఎవరు బొంద పెట్టే అంత దమ్ము, ధైర్యం ఎవరికీ లేదని, తెలుగుదేశం పార్టీ ఉప్పొంగే కెరటం లాంటిది దానిని తట్టుకునే శక్తి ఎవరికీ బిఆర్ఎస్ పార్టీకి లేదని, బలమేంటో బలగం ఏంటో కెసిఆర్ కు తెలుసునని, అందుకే బి ఆర్ ఎస్ పార్టీ లాగులు తడుపుకుంటుందని, రెండు తెలుగు రాష్ట్రాలలో తెలుగుదేశం పార్టీ బలమైన శక్తిగా ఉందన్నారు. ఉద్యమాలతో సాధించుకున్న తెలంగాణను బిఆర్ఎస్ పార్టీ ఉరి తీసిందని ఇంకా సెంటిమెంట్తో తెలంగాణ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తే ప్రజా తీర్పు మిమ్మల్ని అధికారం లోకి రాకుండా చేసి పాతాళంలో పాతరేసింది. లోక సభలో సభలో ఒక సీటు రాకుండా తీర్పు ఇచ్చి కెసిఆర్ ను ఫామ్ హౌస్ కి పరిమితం చేసిన ఇంకా సిగ్గు లేకుండా చిల్లర వ్యాఖ్యలు చేయడం దివాలి కోరుతనము కాదా దీనికి టిఆర్ఎస్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అనవసరంగా తెలుగుదేశం పార్టీ నాయకుల పై నోరు పారేసుకుని సెంటిమెంట్తో ఇంకా పబ్బం గడుపుకోవాలని చూస్తే తెలంగాణ ప్రజలు మిమ్మల్ని క్షమించరు. కర్రు కాల్చి వాత పెడతారని అన్నారు. ఇట్టి సందర్భంలో పాల్గొన్న తెలుగు తమ్ముళ్లు- బింగి వెంకటేశం, శ్యాగ ప్రశాంత్, జెట్టి కొమురయ్య, బేతి రవీందర్, గాజుల శ్రీనివాస్, మండల రమేష్, పంజా బాలరాజు, రామునిపట్ల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఖమ్మంలో పెన్షనర్ల ప్రదర్శన ధర్నా

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 13**

భారత ప్రభుత్వం యుద్ధ నివారణ చర్యలు చేపట్టి నిత్యావసర వస్తువుల ధరలను అదుపులో ఉంచాలని డిమాండ్ చేస్తూ వందలాది పెన్షనర్లు నగరంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన చేపట్టారు. యుద్ధం వద్దు శాంతి ముద్దు ప్రపంచ శాంతి వర్ధిల్లాలి .మానవహననాన్ని ఆపాలి.పర్యావరణాన్ని కాపాడాలని పెన్షనర్లు ప్లకార్డులు చేతపట్టి వైరా రోడ్ లోని పెన్షనర్స్ భవన్ నుండి అంబేద్కర్ విగ్రహం వద్దకు ప్రదర్శన నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం సుబ్బయ్య టి వేణు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల ఉద్యోగ విరమణ ప్రయోజనాలు ఇవ్వకుండా గత రెండు సంవత్సరాల నుండి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న సమయంలో యుద్ధాన్ని ఆసరాగా చూపి నిత్యవసర వస్తువుల ధరలను పెంచడంతో రిటైర్డ్ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేంద్ర ప్రభుత్వం తక్షణమే యుద్ధ నివారణ కు పూనుకోవాలని తద్వారా నిత్యవసర వస్తువుల ధరలను అదుపులో ఉంచాలని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అమెరికా ఇజ్రాయిల్ దేశాలు ఏకపక్షంగా ఇరాన్ పై దాడులు నిర్వహించడంతో దాని ప్రభావం భారతదేశంలో పడుతున్నదని బడి పిల్లలు అని చూడకుండా పాఠశాలల మీద బాంబులు వేయటం న్యాయం కాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రిటైర్డ్ ఉద్యోగుల ప్రయోజనాలు విడుదల చేయాలని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి ఆర్ వెంకట్ నారాయణ ఉపాధ్యక్షులు ఎస్ పూర్ణచంద్రరావు కార్యదర్శి టి జనార్ధన్ పి జానయ్య సీనియర్ నాయకులు సి బాబురావు తో పాటు ఖమ్మం నగర శాఖ నాయకులు పి బసవరావు ఆర్ రాధాకృష్ణ దొడ్డ రమేష్ జి ఆదినారాయణ నాగేశ్వరరావు సిహెచ్ బాబు సత్యనారాయణ వెంకటపతి రాజు ఆంజనేయులు పని రాజ్ కుమార్ గోవిందు మోహన్ దాస్ వెంకటేశ్వర్లు భాస్కర్ రెడ్డి గురవయ్య సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

## పోషకాహారం అందించాలి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**నేషనలిస్ట్ వాయిస్‌జిల్లా ప్రతినిధి మార్చి 13**

సిరిసిల్ల అశోక్ నగర్ లోని అంగన్వాడీ కేంద్రంలో ఆకస్మిక తనిఖీఅంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల పట్టణం అశోక్ నగర్ లోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లల హాజరు రిజిస్టర్ తనిఖీ చేసి, మొత్తం ఎందరు పిల్లలు ఉన్నారు? రోజూ ఎందరు వస్తున్నారో ఆరా తీశారు. పలువురు పిల్లల తల్లులతో మాట్లాడి.. గుడ్డు, పోషకాహారం ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిల్లల ఎత్తు, బరువు కొలిచిన వివరాలు, ఆన్లైన్ అలాగే రిజిస్టర్ నమోదు చేసిన వివరాలు పరిశీలించారు. కేంద్రంలో నిలువ ఉన్న గుడ్లు, బాలా అమృతం తనిఖీ చేశారు. పిల్లల ఎత్తు, బరువు కొలిచే యంత్రాల పనితీరు పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాలకు పిల్లలు రోజూ వచ్చేలా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. పిల్లలు, గర్భిణులు, బాలింతలు అంగన్వాడీ కేంద్రాల సేవలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.



# రాష్ట్ర బడ్జెట్లో ప్రభుత్వ సంక్షేమ రంగానికి ప్రత్యేక నిధులను కేటాయించాలి

## - ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి గట్టు ఆకాష్

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

లిభారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఎస్ ఆర్ ఆర్ కళాశాల కమిటీ ఆధ్వర్యంలో గేట్ ముందు ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లకు బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించాలని మరియు పెండింగ్లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్లక్కార్స్ తో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా లిఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి గట్టు ఆకాష్‌లి మాట్లాడుతూ సంక్షేమ రంగానికి ప్రత్యేక నిధులు ఏర్పాటు చేయాలని పూర్తిగా సంక్షేమరంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసిన పరిస్థితి నేడు కనబడుతుందని కావున రాష్ట్ర ప్రభుత్వం రాబోయే బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి మంచి ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యంగా సంక్షేమరంగాన్ని ఉన్నత స్థాయిలో బడ్జెట్ అందజేసి సంక్షేమ రంగాన్ని అభివృద్ధి చేయవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని వారు అన్నారు. గత ఐదు నెలలుగా సంక్షేమ రంగానికి సంబంధించిన బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం లేదని దీని ద్వారా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు నడిపించడం చాలా కష్టంగా మారిందని వార్డెన్లు తలలు పట్టుకునే పరిస్థితి ఏర్పడిందని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకటే పోకడలతో ముందడుగు వెళ్తూ విద్యారంగాన్ని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ నేడు రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టల్ చదువుకునే విద్యార్థులుకు ఫుడ్ పాయిజన్లకు గురవుతున్నారు అంటే కారణం నాణ్యతలేని ఆహారాన్ని విద్యార్థిలు తీసుకోవడం ద్వారా జరుగుతున్నవి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా సంక్షేమరంగాన్ని పట్టించుకోవాలని వారు కోరారు. వచ్చే బడ్జెట్లో సంక్షేమ రంగానికి మంచి నిధులను కేటాయించాలని దాని ద్వారా విద్యార్థులు చదువులకు ఎటువంటి ఆటంకం రాకుండా ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారు విద్యాశాఖ ని తన వద్ద ఉంచుకొని ప్రస్తుతం కళయాపన చేస్తున్నారు ఇప్పటికైనా విద్యాశాఖ మంత్రిని రాష్ట్రానికి కేటాయించి దానిని సమీక్షించే నాయకున్ని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో లిఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సందేశ్, సన్నీ కళాశాల నాయకులు అక్షయ్, రమేష్, రాకేష్, రఘు,ఆదిత్య ,అజయ్ తదితరులు పాల్గొన్నారు




# ముగిసిన సర్పంచుల శిక్షణ కార్యక్రమం

**నేషనలిస్ట్ వాయిస్‌చండూరు మండలం మార్చి 13**

నూతనంగా ఎన్నిక కాబడిన సర్పంచులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం శుక్రవారం పూర్తి కావడం జరిగింది. ఈ యొక్క శిక్షణ ముఖ్య ఉద్దేశం గ్రామాలను ఏ విధంగా పరిశుభ్రంగా ఉంచుకోవాలి, పచ్చదనం పరిశుభ్రత,ఉపాధి హామీ పనుల నిర్వహణ, గ్రామంలోని ప్రజలకు త్రాగునీరు సరఫరాలు, ప్రజలతో మమేకమై గ్రామ అభివృద్ధికి కావలసిన ఏర్పాట్లపై శిక్షణ ఇవ్వడం, అదేవిధంగా 15 ఫైనాన్స్ నుండి వచ్చే డబ్బులను గ్రామ అవసరాలకు ఏ విధంగా ఉపయోగించాలి అనే దానిపై శిక్షణ ఇవ్వడం జరిగింది. శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో బి యాదగిరి, చండూరు మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు పాల్గొనడం జరిగింది.



# ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశానికి హాజరై ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపిన

## కౌన్సిలర్ బర్రె పూజిత - జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్

**నేషనలిస్ట్ వాయిస్యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 13**

యాదాద్రి భువనగిరి జిల్లా ఎన్నో ఏళ్లుగా సొంతింటి నిర్మాణం కోసం కలలు గన్న కుటుంబాలు నేడు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలతో వారి సొంతింటి కలలను నెరవేర్చుకుంటున్నారని బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ,23వ వార్డు కౌన్సిలర్ బర్రె పూజిత - జహంగీర్ అన్నారు. భువనగిరి మున్సిపల్ పట్టణంలోని 23వ వార్డులో,నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి శుక్రవారం బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్, 23వ వార్డు కౌన్సిలర్ బర్రె పూజిత - జహంగీర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు నూతన గృహ నిర్మాణం చేసుకున్న కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి నూతన వస్త్రాలు ఇచ్చి అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 10 సంవత్సరాల కాలంలో ఇల్లు లేని నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు అనుభవించారని ప్రజా ప్రభుత్వం పాలన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయల ఖర్చుతో ఉచితంగా సొంతింటి కల సహకారం చేస్తుందని అందులో భాగంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో భువనగిరి మున్సిపల్ పట్టణంలోని అత్యంత అధిక సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి లబ్దిదారులకు ఉచితంగా ఐదు లక్షల రూపాయలతో ఇంటి నిర్మాణం చేసుకుని నేడు గృహ ప్రవేశానికి వెళ్లడం చాల సంతోషంగా ఉందని అన్నారు.రానున్న రోజుల్లో లబ్దిదారులకు అందరికీ అధిక సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేందుకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సానుకూలంగా ఉన్నారని లబ్దిదారులకు ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ పొదిల రాజశేఖర్,పొట్ట శ్రీనివాస్ ఇందిరమ్మ ఇండ్ల వార్డ్ ఇంచార్జ్,ఇందిరమ్మ లబ్ధిదారులు



కందుకూరి రమాదేవి -గోపాలకృష్ణ, నాయిని మాధవి-రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు రవివర్ధన్,సామల కృష్ణ మూర్తి,కడారి అనిల్,గోపే బాబు,భూషపాక మల్లేష్, గాయపాక వెంకటేష్,కసర బోయిన సాయి,బర్రె క్రాంతి, పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇళ్ల వద్ద నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### ప్లాస్టిక్ వస్తువులు ప్లాస్టిక్ డబ్బాలు కాలువలో చేయొద్దు..

### 20వ వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు

### 20 వార్డు లో డ్రై డే ఫ్రైడే కార్యక్రమం..

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 13**

వైరా మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా 20వ వార్డ్‌లో నిర్వహించిన కార్యక్రమం లో వార్డు కౌన్సిలర్ ఉండ్రు  వరలక్ష్మి శ్యాంబాబు దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డ్‌లో పరిశుభ్రత కార్యక్రమాలను పరిశీలించి, దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు నివారించేందుకు ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కొత్తగా నిర్మించిన రోడ్డును పరిశీలించారు. అనంతరం అపరిష్కృతంగా పడి ఉన్న కాలవ మరుమత్తులను దగ్గరుండి పర్యవేక్షించి తీయించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు ఆట వస్తువులను కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి అందించారు. ఇళ్ల వద్ద నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్లాస్టిక్ వస్తువులు ప్లాస్టిక్ డబ్బాలు కాలువలో వేయొద్దని ఇంటి ముందు చెత్తను తడి పొడి చెత్తను చెత్త బండిలో  వేయాలని సూచించారు. అదేవిధంగా టీచర్స్  కాలనీలో పిచ్చి మొక్కలు తొలగించి రోడ్లను క్లీనింగ్ చేయించారు. ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో ప్రజలు సహకరించాలని కోరారు. వార్డులో స్థలంలో పిచ్చిముక్కలతో నిండి ఉన్న ఇంటి యజమానులకు త్వరతగతిన దగ్గరుండి తీయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







# 10వ తరగతి పరీక్షలకు కట్టుదిట్టమైన పోలీసు భద్రత

### - వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఐపీఎస్ - పరీక్షా కేంద్రాల వద్ద బి,ఎన్, ఎస్,ఎస్ -163 (144 సెక్షన్) అమలు - ప్రతి జిరాక్స్ సెంటర్ల మూసివేయాలని ఎస్పీ ఆదేశాలు - 37 కేంద్రాల్లో 7,212 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు

**చిన్నంబావి మండలం**

**నేషనలిస్ట్ వాయిస్**

విద్యార్థులు ఎటువంటి భయం లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా జిల్లాలోని అన్ని పదవ తరగతి (ఎస్ ఎస్సి ) పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఐపీఎస్ తెలిపారు. వనపర్తి, మార్చి-13 వనపర్తి జిల్లాలో నిర్వహించనున్న 10వ తరగతి (ఎస్ ఎస్సి ) వార్షిక పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద శాంతి భద్రతలు పరిరక్షించేందుకు బి,ఎన్,ఎస్,ఎస్ --2023 సెక్షన్ 163 (144 సెక్షన్) అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. వనపర్తి జిల్లాలో 37 పరీక్షా కేంద్రాలలో మొత్తం 7,212 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం నిషేధం. ఈ ఆంక్షలు 14 మార్చి 2026 నుండి 16 ఏప్రిల్ 2026 వరకు అమల్లో ఉంటాయి. ప్రతి పరీక్షా రోజు ఉదయం 07:00 గంటల నుండి మధ్యాహ్నం 03:00 గంటల వరకు సెక్షన్ 163 అమల్లో ఉంటుందని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఉన్న జిరాక్స్ సెంటర్లు పరీక్షల సమయంలో తప్పనిసరిగా మూసివేయాలని ఎస్పీ ఆదేశించారు. జిల్లాలోని అన్ని పోలీస్టేషన్ అధికారులకు పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులు ఎలక్ట్రానిక్ వాచీలు లేదా ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా కేంద్రాల్లోకి తీసుకురావద్దని సూచించారు. పరీక్షల సమయంలో ఇన్విజిలేటర్లు మరియు పోలీస్ సిబ్బంది మొబైల్ ఫోన్ల వినియోగాన్ని కూడా నిషేధించారు. ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. విద్యార్థులు ఎటువంటి ఆందోళన లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా జిల్లా పోలీస్ శాఖ సంపూర్ణ భద్రతా ఏర్పాట్లు



చేసినట్లు తెలిపారు. పరీక్షల పారదర్శకతను కాపాడేందుకు ప్రజలు మరియు తల్లిదండ్రులు పోలీసుశాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.

# కేంద్ర ప్రభుత్వం వీజీబీ రాంజీ చట్టాన్ని రద్దు చేయాలి

## - సిపిఎం డిమాండ్

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**



కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన విబిజి రాంజీ చట్టాన్ని రద్దుచేసి ఉపాధి హామీ పథకాన్ని యధా విధిగా కొనసాగించాలని సిపిఎం వనపర్తి జిల్లా కమిటీ సభ్యులు ఎం. ఆది, సిపిఎం నాయకులు రాముడు, డిమాండ్ చేశారు. శుక్రవారం చిన్నంబావి మండలం, దగడ పల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో వారి సమస్యలపై మాట్లాడటం జరిగింది. 2004లో యూపీఏ ప్రభుత్వంలో వామపక్షాల మద్దతుతో ప్రభుత్వాన్ని పరిపాలనలో పేదలకు గ్యారెంటీ పనిచేసే పథకం ఉండాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వంలో పోరాడి సాధించుకున్న చట్టానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నామకరణం చేశారు. ఒక్క సంవత్సరానికి 100 రోజుల పని దినాలు కల్పిస్తూ చట్టాన్ని తీసుకొని రావడం జరిగింది అన్నారు. అప్పటి నుంచి ఈ పథకం 2025 వరకు కొనసాగుతూ వచ్చిందని ప్రజలందరూ 200 పని దినాలు పెంచి రోజువారి వేతనం 600 రూపాయలు ఇవ్వాలని పోరాటాలు కొనసాగిస్తుంటే పిడుగు పడ్డట్టు కేంద్ర ప్రభుత్వం పాత ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి చట్టాన్ని సవరించి కొత్తగా విబిజి రాంజీ అనే పేరుతో అనేక రకాల లొసుగులతో కొత్త పథకానికి నాంది పలికారని ఈ చట్టం ఉపాధి హామీ పథకానికి ఎలాంటి గ్యారెంటీ లేకపోగా నిర్వీర్యం చేసే దిశగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలందరూ గమనించి కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ఆది అన్నారు.

# ఔదార్యం చాటుకున్న ఆరవ వార్డ్ కౌన్సిలర్ బాకంసాయి కిరణ్!

### - విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు పెన్సిళ్లు అందజేత!

**సుల్తానాబాద్ మార్చి-13 నేషనలిస్ట్ వాయిస్**

ఆరవ వార్డు లోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఆరవ వార్డు కౌన్సిలర్ బాకమ్ సాయికిరణ్ శుక్రవారం దాదాపు ముప్పై  మందికి పరీక్ష ప్యాడులు పెన్నులు పెన్సిళ్లు అందజేసి, తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వార్డ్ కౌన్సిలర్ సాయికిరణ్ మాట్లాడుతూ పదవ తరగతిలో విద్యార్థిని విద్యార్థులు ప్రతిభ కనబరచాలని ప్రతి ఒక్కరు మొదటి ర్యాంకులో ఉత్తీర్ణత సాధించాలని కోరారు. విద్యార్థిని విద్యార్థులకు తన సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని సాయికిరణ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ కుమార్ ఆరెపల్లి కిరణ్ హేమన్ రాజు సోహన్ రాజు మామిడిపల్లి శ్రీకాంత్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..



# పానుగల్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సి. కురుమయ్య

### - మర్యాద పూర్వకంగా జిల్లా ఎస్పీని

### - కలిసిన పానుగల్ నూతన ఎస్ ఐ

**కొల్లాపూర్ నియోజక వర్గం నేషనలిస్ట్ వాయిస్**

పోలీసుశాఖలో క్రమశిక్షణ, ప్రజా భద్రత, చట్టపరమైన నిబద్ధతలకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ విధులు నిర్వహించాలని వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్  నూతన ఎస్సైకి స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. పానుగల్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సి. కురుమయ్య శుక్రవారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ  మాట్లాడుతూ పోలీసు అధికారులు నీతి, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలందించాలి అని సూచించారు. ప్రజలు పోలీసులపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టే విధంగా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని ఎస్సైకి సూచించారు. నూతన ఎస్సై సి. కురుమయ్య గతంలో మహబూబ్ నగర్ సీసీఎస్ ఎస్సైగా విధులు నిర్వహించి, బదిలీపై పానుగల్ పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఇప్పటి వరకు పానుగల్ ఎస్సైగా పనిచేసిన శ్రీనివాసులు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా ఎస్సై కురుమయ్య మాట్లాడుతూ పానుగలు పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అత్యంత కీలకం అని తెలిపారు. చట్ట పరిరక్షణలో ప్రజలతో కలిసి ముందుకు సాగుతూ సమర్థవంతమైన పోలీస్ సేవలు అందిస్తానని పేర్కొన్నారు.




# నేటి నుంచి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ఏర్పాట్లు పూర్తి ఎంఈఓ: వి.సుధాకర్ రెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్చండూరు మండలం మార్చి 13**

2026 మార్చి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు 14-3- 2026నుండి15-4-2026 వరకు జరగబోయే పరీక్షలకు నల్గొండ జిల్లా చండూరు మండలంలో మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది.జడ్.పి.హెచ్.ఎస్, చండూరు,గాంధీ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం,సన్ షైన్ స్కూల్ ఇంగ్లీష్ మీడియం సెంటర్లలో ఏర్పాటు చేయడం జరిగింది.పరీక్షకు 628 విద్యార్థులు హాజరు కాబోతున్నారు.అమ్మాయిలు 336 అబ్బాయిలు 292 సంఖ్య ఉన్నారు.ఇట్టి పరీక్షలకు సంబంధించి మూడు సెంటర్లలోనూ చీఫ్ సూపర్డెంట్,డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ ముందస్తుగా అన్ని వసతులను ఏర్పాటు చేసుకొని శుక్రవారం ఇన్విజిలెటర్లతో సమావేశము నిర్వహించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా పరీక్షలు సజావుగా జరగాలని సూచనలు చేసి ప్రభుత్వము సూచనల మేరకు పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని తెలియజేయడమైనది.ఇట్టి కార్యక్రమంలో చండూరు మండల ఎంఈఓ వి. సుధాకర్ రెడ్డి పాల్గొని తగు సూచనలు చేయనైనది.





# రాజాపేట మండల కేంద్రంలో ఉన్న నర్సరీనిఎస్సీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి





**నేషనలిస్ట్ వాయిస్‌యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 13**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం రాజపేట మండల కేంద్రంలో శుక్రవారం నర్సరీని,జిల్లా కలెక్టర్ సందర్శించారు. మొత్తం ఎన్ని మొక్కలు నాటారని,వాటిలో ఏ ఏ మొక్కలు నాటారని అడిగి తెలుసుకున్నారు.నర్సరీకి ప్రతిరోజు వచ్చి మొక్కలకు నీరు పోయాలని సూచించారు.ఒక మంచి ఆహ్లాదకరమైన వాతావరణంగా ఉండాలన్నారు.తదనంతరం మండల కేంద్రంలోని అవెన్యూ ప్లాంటేషన్ ను పరిశీలించి మొక్కలను నాటి వదిలేసారని,సరిగ్గా నీరు పోయడం లేదని చెట్టు చుట్టూ పిచ్చి మొక్కలు మొలిచాయని సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.చెట్టు చుట్టూ గుంతలు తీసి ప్రతిరోజు వారీగా నీరు పొయ్యాలని చుట్టూ పిచ్చి మొక్కలు చెత్త లేకుండా శుభ్రం చేయాలని ఎఫ్ ఏ కు ఆదేశించారు.అనంతరం రాజాపేట మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో కిచెన్ను పరిశీలించి మెనూ ప్రకారం ఈరోజు పెట్టే భోజనం ఏంటి అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే భోజన నాణ్యతను, స్టోరేజ్ రూమ్ లను, వంటకు అవసరమైన వస్తువులను పరిశీలించారు.గుడ్లు, కూరగాయలు తాజాగా ఉండాలని సూచించారు. విద్యార్థుల డార్మెటరీ కాలనీ పరిశీలించి విద్యార్థులు పడుకునే బెడ్ లు మంచిగా ఉన్నాయా లేవా అని పరిశీలించారు.విద్యార్థులు వాడుకునే టాయిలెట్స్ పరిశీలించి ప్రతిరోజు శుభ్రపరిచి పాఠశాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్,వైస్ ప్రిన్సిపల్,ఉపాధ్యాయ బృందం సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎల్పీజీ గ్యాస్ సరఫరాపై అపోహలు నమ్మొద్దు జిల్లాల్లో కొరత లేదు

## - పానిక్ బుకింగ్‌లను నియంత్రించాలి - జిల్లా స్థాయిలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించాలి

**నేషనలిస్ట్ వాయిస్ జగిత్యాల్(మార్చ్ 13)**

రబీ పంటలకు సాగునీటి సరఫరా, తాగునీటి అందుబాటు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా మరియు ఎల్పీజీ గ్యాస్ సరఫరా అంశాలపై హైదరాబాద్ నుండి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కె. రామకృష్ణ రావు మరియు ఉన్నతాధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో జగిత్యాల కలెక్టరేట్ నుండి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎల్పీజీ గ్యాస్ సరఫరాపై రాష్ట్రంలో ఎలాంటి కొరత లేదని స్పష్టం చేశారు. అమెరికా ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడిందని సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని తెలిపారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురి కాకుండా అపోహలను నమ్మవద్దని సూచించారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం 810 ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందని, రాష్ట్రంలో కోటి 29 లక్షల ఎల్పీజీ కనెక్షన్లు ఉండగా రోజుకు సుమారు 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతోందని వివరించారు. రాష్ట్రంలోని బాట్లింగ్ ప్లాంట్లలో ఎక్కడా గ్యాస్ కొరత నమోదుకాలేదని తెలిపారు.అయితే సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారం వల్ల వినియోగదారులు అవసరానికి మించి గ్యాస్ సిలిండర్లు బుక్ చేసుకుంటున్నారని, దీనివల్ల పానిక్ బుకింగ్ పరిస్థితులు ఏర్పడుతున్నాయని మంత్రి తెలిపారు. అందువల్ల పట్టణ ప్రాంతాల్లో 25 రోజులకు ఒకసారి, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులకు ఒకసారి మాత్రమే ఎల్పీజీ సిలిండర్ బుక్ చేసుకోవాలని వినియోగదారులకు సూచించారు.గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రులు, విద్యాసంస్థలు, వృద్ధాశ్రమాలు మరియు ఇతర ప్రభుత్వ సంస్థలకు ప్రాధాన్యత క్రమంలో గ్యాస్ సరఫరా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.గ్యాస్ కొరత పేరుతో అక్రమంగా నిల్వ చేయడం, మళ్లించడం లేదా బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో ఇలాంటి అక్రమాలకు సంబంధించి 288 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.గ్యాస్ సరఫరా పరిస్థితిని పర్యవేక్షించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హై లెవల్ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసి పరిస్థితులను నిరంతరం సమీక్షిస్తామని చెప్పారు.అదేవిధంగా ప్రతి జిల్లాలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక సమన్వయ కమిటీ ఏర్పాటు చేసి ఎల్పీజీ గ్యాస్ నిల్వలు, సరఫరా పరిస్థితులను ప్రతిరోజూ సమీక్షించాలని అధికారులకు సూచించారు. జిల్లాల్లో గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లతో తక్షణమే సమావేశాలు ఏర్పాటు చేసి సరఫరా వ్యవస్థను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.ప్రజలకు సరైన




సమాచారం చేరేలా సమాచార మరియు ప్రజా సంబంధాల శాఖ (×ధ్రూ=) సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్పించాలని, తప్పుడు ప్రచారాలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని సూచించారు.జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ సరఫరా విషయంలో ప్రజలు ఎలాంటి గందరగోళానికి గురి కావాల్సిన అవసరం లేదని, అవసరమైనంత సరఫరా అందుబాటులో ఉండేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ రైతులు సంప్రదాయ పంటలతో పాటు ప్రత్యామ్నాయ పంటలను కూడా సాగు చేసి ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు, మార్కెట్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని లాభదాయకమైన పంటల వైపు రైతులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయానికి అనుబంధంగా ఉన్న పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, కోళ్ల పెంపకం, మత్స్యరంగాలను అభివృద్ధి పరచడం ద్వారా రైతుల ఆదాయం పెంచవచ్చని తెలిపారు. రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా విభిన్న రంగాల్లో అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు.రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఆధునిక వ్యవసాయ పద్ధతులను పరిచయం చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులతో సమన్వయం చేసుకొని వారికి అవసరమైన సలహాలు, సాంకేతిక సహాయం అందించాలన్నారు. రైతులు ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకొని వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చుకోవాలని మంత్రి సూచించారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామస్థాయిలో రైతులకు మార్గనిర్దేశం చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# 13వార్డు మరియు 32వార్డుల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా క్లిన్ చేసి ఆదర్శం గా నిలిచిన సిరిసిల్ల మున్సిపాలిటీ










**నేషనలిస్ట్ వాయిస్‌జిల్లా ప్రతినిధి మార్చి 13**

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణ మున్సిపాలిటీ తెలంగాణా ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖాదర్ పాషా ఆధ్వర్యంలో 13వ వార్డు మరియు 32వ వార్డు లో మురికి కాలువలు శుభ్రం చేయడం తో పాటు రోడ్లు అన్ని అస్తవ్యస్థంగా ఉండే క్లిన్ చేయడం జరిగింది అని మున్సిపల్ కమిషనర్ ఖాదర్ పాషా తెలిపారు. 13వ వార్డు మరియు 32వ వార్డు ప్రజలు మున్సిపల్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పెద్ద తుప్ర తండాలో అన్నప్రాసన చేయించిన సర్పంచ్ ముడవత్ బిక్యా నాయక్ - చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం

**శంషాబాద్. మార్చ్ 13. నేషనలిస్ట్ వాయిస్.**




శంషాబాద్ మండలంలోని పెద్ద తూప్రా తండాలో అంగన్వాడీ విద్యార్థులకు గ్రామ సర్పంచ్ ముడవత్ బిక్యా నాయక్ సామూహిక అక్షరాభ్యాసం. అన్నప్రాసన చేయించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పెద్ద తూప్రా తండాలో ప్రతిరోజు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ బిక్యా నాయక్ తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్ వాడి కేంద్రంలో ఉన్న పలువురు చిన్నారులకు ఆయన అన్నప్రాసన చేయించారు. అనంతరం మరికొందరు విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. అంగన్వాడి పాఠశాలలో ఉన్న 30 మంది విద్యార్థులకు సక్రమంగా పౌష్టిక ఆహారాన్ని అందజేయాలని సూచించారు. ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సంబంధిత అధికారులు సిబ్బందితో కలిసి గ్రామంలో పర్యటించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లను పరిశీలించారు . గ్రామానికి మంచినీటిని సరఫరా చేస్తున్న వాటర్ ట్యాంకును శుభ్రం చేయించారు. గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మౌలిక వసతుల కల్పనకు తాను అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు బిక్యా నాయక్ తెలిపారు . ఈ కార్యక్రమంలో పలువురు అధికారులతో పాటు గ్రామ కార్యదర్శి సమత. ఉప సర్పంచ్ కేతావత్ గోవింద నాయక్. గ్రామపంచాయతీ సభ్యులు సాలి . రాము. మౌనిక. రవి. రమేష్. శైలజ. బుజ్జి పాఠశాల ఉపాధ్యాయులు. అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు .

# యాదవ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శ్రీకారం

**సుల్తానాబాద్ మార్చి-13 నేషనలిస్ట్ వాయిస్**

పెద్దపల్లి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డులో యాదవ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి పది లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏడవ వార్డు కౌన్సిలర్ ఉట్ల వరప్రదీప్ ఆధ్వర్యంలో యాదవ సంఘం కుల పెద్దలతో పాటు సంబంధిత ఏఈ తో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సంబంధించిన బిల్డింగ్ అంచనాలు, నిర్మాణ విధానం, స్థల పరిశీలన తదితర అంశాలపై సవివరంగా చర్చించారు. త్వరలోనే పనులు ప్రారంభించి యాదవ కమ్యూనిటీకి ఉపయోగపడే విధంగా హాల్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ ఉట్ల వరప్రదీప్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే సహకారంతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు కావడం ఆనందకరమని తెలిపారు. ఈ హాల్ ద్వారా యాదవ సంఘానికి చెందిన ప్రజలు వివిధ కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు సౌకర్యం కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం కుల పెద్దలు, స్థానిక నాయకులు అధికారులు పాల్గొన్నారు..



# పది పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ - సీఐ ఆర్ సంతోష్

**ఆత్మకూర్ నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 13**



పదవ తరగతి పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని ఆత్మకూరు సిఐ ఆర్ సంతోష్ తెలిపారు. శుక్రవారం ఆయన ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల రక్షణ లో భాగంగా సెక్షన్ 163 బి ఎన్ఎస్ఎస్ (144 సెక్షన్)అమలు చేయనున్నట్లు తెలిపారు. రేపటి నుండి ఏప్రిల్ 16 నుండి 2026 వరకు ఉదయం 09:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదని పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు రేపటి నుండి ఏప్రిల్ 13 తేది వరకు ప్రతిరోజూ ఉదయం 06:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు మూసివేయాలని,సీఐ ఆదేశించారు.ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని ఆయన హెచ్చరించారు.

# అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో మంత్రి పొంగులేటిశ్రీనివాసరెడ్డి

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 13**





కామేపల్లి మండలంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమశీ మరియు బీటీ రోడ్డు ప్రారంభోత్సవాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు పత్రాల పంపిణీ కార్యక్రమాల లాంటి పలు అభివృద్ధి కార్యక్రమాలలో శుక్రవారం నాడు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి ప్రధాన అనుచరుడు,మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో పండితాపురం పశువుల సంత నుండి మధ్యాహ్నం 12 గంటలకు భారీ బైక్ ర్యాలీ జరిగింది. మొదట మల్లిబాబు యాదవ్ ఇంటిలో ఏర్పాటుచేసిన తేనెటీ విందు కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, రాం రెడ్డి చరణ్ రెడ్డి, షేక్ పతే మహమ్మద్, ధనియాకుల హనుమంతరావు,గింజల నర్సిరెడ్డితో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ ఇందిరమ్మ రాజ్యంలో పేదలను గుర్తించి వారి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాన్ని చూసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని, ప్రతి పేదవాడికి పథకాలు అందేటంతవరకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటానని, ఇచ్చిన మాట తప్పుకోవడం జరగదని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ ధరావత్ అనురాధ, రాశీ రెడ్డి జగన్నాథ్ రెడ్డి ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, ధరావత్ లాలు నాయక్, ఎస్.కె రబ్బానీ పాషా గుజ్జర్లపూడి రాంబాబు తోటకూరి శివయ్య, విట్టా శీను, చింటూ, పరిమిశెట్టి సాంబయ్య గుగులోతు రవి జక్కంపూడి వెంకటేశ్వర్లు, మేకల లక్ష్మీనారాయణ, పాటిబండ్ల ప్రసాద్ బాదావత్ నాగరాజు చల్ల మల్లయ్య బండి ఎల్లయ్య, బండి ఉపేందర్ దేరంగుల తిరపయ్య, జన్నారపు లింగయ్య,శీలం పుల్లయ్య దనియాకుల మాధవరావు మొగిలి శ్రీను, అయితన బోయిన విట్టల్ రావు, ఇమ్మడి రామనాథం గోపిరెడ్డి, ఏపూరి మల్లయ్య బొడ్డు లక్ష్మీనారాయణ, కోలా వెంకటేశ్వర్లు రాందాస్, గబ్రు నాయక్, కొమ్మినేని శ్రీనివాసరావు, మద్దినేని రమేష్ బాబు, మంద నాగేశ్వరరావు, నల్లమోతు లక్ష్మయ్య, అధికారులు సర్పంచులు అనధికారులు, మాజీ ఎంపీటీసీ లు, ప్రజాప్రతినిధులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# బోనాల పండుగకు హాజరైన మాజీ శాసన సభ్యురాలు



**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 13**

శుక్రవారం ముచ్చర్ల గ్రామంలోని ముత్యాలమ్మ తల్లి బోనాల సందర్భంగా ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలైన బానోత్ హరిప్రియ , హాజరైనారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ, మరియు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెద్దలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన







**పాల్గొన్న ఎమ్మెల్సీ: నెల్లికంటి సత్యం**

**మునుగోడు శాసనసభ్యులు: కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**నేషనలిస్ట్ వాయిస్-చండూరు/ మునుగోడు మార్చి 13**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నల్గొండ జిల్లా మునుగోడు పట్టణంలో మునుగోడు చండూరు ఆర్ అండ్ బి రోడ్డు నుండి దుబ్బ కాల్వ రోడ్డు వరకు 85 లక్షల రూపాయల వ్యయంతో, చండూరు మునుగోడు ఆర్ అండ్ బి రోడ్డు కేజీబీవీ పాఠశాల ఎదురుగా లక్ష్మీదేవి గూడెం వరకు 1 కోటి 50 లక్షల వ్యయంతో,మునుగోడు చండూరు ఆర్ అండ్ బి రోడ్డు నుండి సోలిపురం వరకు 3 కోట్ల 85 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే రోడ్డు అభివృద్ధి పనులకు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలిసి శంకుస్థాపన చేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. ఈ యొక్క కార్యక్రమంలో అధికారులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ అప్రెంటిస్‌షిప్‌కు దరఖాస్తులు ఆహ్వానం టీజీఎస్ఆర్టీసీ ఖమ్మం రీజియన్

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 13:**



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) ఖమ్మం రీజియన్‌లో గ్రాడ్యుయేట్ అప్రెంటిస్‌షిప్ శిక్షణకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అధికారులు తెలిపారు.బి.కాం, బి.ఎస్సి, బి.బి.ఎ, బి.సి.ఎ, బి.ఏ మరియు ఇంజనీరింగ్/ డిప్లమా వంటి డిగ్రీ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులు ఈ అప్రెంటిస్‌షిప్‌కు అర్హులని పేర్కొన్నారు. ముఖ్యంగా 2021 సంవత్సరం తర్వాత డిగ్రీ పూర్తి చేసిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.అభ్యర్థులు కేంద్ర ప్రభుత్వనట్స్ 2.0 పోర్టల్ (హెచ్ టి టి పీ ఎస్://నట్స్.ఎడ్యుకేషన్.గోవా.ఇన్/) ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తు ప్రక్రియ మార్చి 14, 2026 నుండి మార్చి 23, 2026 వరకు కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. ఎంపికైన అభ్యర్థులకు టీజీఎస్ఆర్టీసీ ఖమ్మం రీజియన్ పరిధిలోని డిపోలు మరియు వర్క్‌షాపుల్లో అప్రెంటిస్‌షిప్ శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు గడువు లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.అప్రెంటిస్‌షిప్‌కు సంబంధించిన పూర్తి వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చని టీజీఎస్ఆర్టీసీ ఖమ్మం రీజియన్ మేనేజర్ సరి రామ్ తెలిపారు.

# ఇళ్ల వద్ద నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**ప్లాస్టిక్ వస్తువులు ప్లాస్టిక్ డబ్బాలు కాలువలో చేయొద్దు..**

**20వ వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు**

**20 వార్డు లో డ్రై డే ఫ్రైడే కార్యక్రమం**

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మార్చి 13**







వైరా మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా 20వ వార్డ్‌లో నిర్వహించిన కార్యక్రమం లో వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డ్‌లో పరిశుభ్రత కార్యక్రమాలను పరిశీలించి, దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు నివారించేందుకు ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కొత్తగా నిర్మించిన రోడ్డును పరిశీలించారు. అనంతరం అపరిశుభ్రంగా పడి ఉన్న కాలవ మరుమత్తులను దగ్గరుండి పర్యవేక్షించి తీయించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు ఆట వస్తువులను కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి అందించారు. ఇళ్ల వద్ద నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్లాస్టిక్ వస్తువులు ప్లాస్టిక్ డబ్బాలు కాలువలో వేయొద్దని ఇంటి ముందు చెత్తను తడి పొడి చెత్తను చెత్త బండిలో వేయాలని సూచించారు. అదేవిధంగా టీచర్స్ కాలనీలో పిచ్చి మొక్కలు తొలగించి రోడ్లను క్లీనింగ్ చేయించారు. ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో ప్రజలు సహకరించాలని కోరారు. వార్డులో స్థలంలో పిచ్చిమొక్కలతో నిండి ఉన్న ఇంటి యజమానులకు త్వరతగతిన దగ్గరుండి తీయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా దూసుకెళ్తున్న బీసీ సమాజం

**- జాతీయ బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు -డాక్టర్ కె.వి కృష్ణారావు నూతన కమిటీల ఎన్నిక**

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 13**





ఖమ్మం నగరంలో శుక్రవారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తిని మధు గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ కె.వి కృష్ణారావు హాజరై మాట్లాడారు . సమాజంలో బీసీలు అనగా దొక్కబడుతున్నారని ఇప్పటికైనా మేల్కొని బీసీలు అంతా ఐక్యమై రాజ్యాధికార దిశగా ప్రయాణించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లేషన్ సభలో ఇచ్చిన హామీ అయిన బీసీ 42% రిజర్వేషన్ ను వెంటనే అమలు చేసి షెడ్యూల్ నైన్ (9) లో పొందుపరిచి చట్టబద్రత కల్పించాలని అలాగే బీసీ మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్ ను ఏర్పాటు చేసి సామాజిక , ఆర్థిక , రాజకీయ , విద్య , వైద్య మరియు ఉద్యోగ రంగాలలో బీసీ అభివృద్ధికి ప్రభుత్వాలు తోడ్పడి బీసీ బిడ్డలకు ముందు తరాల భవిష్యత్తును అందించాలని కోరారు . అలాగే మార్చ్ 15న జరిగే ఫీజు పోరు దీక్ష ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు . సత్తుపల్లి నియోజకవర్గం అధ్యక్షులు మారుతి ఆధ్వర్యంలో 5 మండలాల అధ్యక్షులు నియమించడం జరిగింది . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మోత్కూరు వెంకటేశ్వర చారి , రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగరాజు యాదవ్ , జిల్లా గౌరవ సలహాదారులు పద్మాచారి , జిల్లా ఉపాధ్యక్షులు మక్కల వెంకన్న , యువజన విభాగం జిల్లా అధ్యక్షులు రాసాల సతీష్ యాదవ్ , ప్రధాన కార్యదర్శి చిన్నం శెట్టి వెంకట రామకృష్ణ , కోశాధికారి గునిగంటి వీరన్న , జిల్లా కార్యదర్శి కుందారపు సుధాకర్ , ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పుల్లూరు వెంకన్న బాబు , సత్తుపల్లి కాంసెన్సీ స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షులు సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు . కొండలరావు సత్తుపల్లి మండలం , మణికంత వేంసూరు మండలం , శీను పెనుబల్లి మండలం , మురళి కల్లూరు మండలం , శ్రీనివాసరావు తల్లాడ మండలం వారిగా ఎన్నుకున్నారు .

# నీలాద్రిపేట గండిలో మెగా మెడికల్ క్యాంప్ సోలార్ లైట్లు, క్రీడా కిట్లు, పిల్లలు బ్యాగులు, మహిళలకు చీరలు, పంపిణీ

**- ఎస్పీ పి. రోహిత్ రాజ్, ఓఎస్డీ నరేందర్ చేతుల మీదుగా సోలార్ లైట్లు, నిత్యావసరాల పంపిణీ...**

**- విద్యార్థులకు బ్యాగులు, యువతకు వాలీబాల్ కిట్లు అందజేత...**

**- గ్రామస్తులకు ఉచిత వైద్య పరీక్షలు యువతక వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచన.....**

**నేషనలిస్ట్ వాయిస్మార్చి 13, పినపాక ప్రతినిధి.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం నీలాద్రిపేట గండి గ్రామంలో జిల్లా ఎస్పీ పి. రోహిత్ రాజ్, ఐపీఎస్ కరకగూడెం పోలీసుల ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ పి. రోహిత్ రాజ్, ఐపీఎస్, ఓఎస్డీ నరేందర్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నీలాద్రిపేట గండి గ్రామస్తులకు సోలార్ లైట్లు, నిత్యావసర సామగ్రి, మహిళలకు చీరలు, విద్యార్థులకు పాఠశాల బ్యాగులు పంపిణీ చేయడంతో పాటు యువతకు వాలీబాల్ కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ...యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా విద్యపై దృష్టి పెట్టాలని సూచించారు. తల్లిదండ్రులు చిన్న వయసులోనే పిల్లలను పనులకు పంపకుండా తప్పనిసరిగా పాఠశాలకు పంపించాలని, వారి భవిష్యత్తుకు విద్య ఎంతో ముఖ్యమని తెలిపారు. గ్రామాల్లో బాల్య వివాహాలు జరగకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. గ్రామంలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. గ్రామంలో ఎవరూ మద్యానికి బానిసై గొడవలకు దిగకుండా శాంతి భద్రతలను కాపాడాలని సూచించారు. గ్రామానికి రోడ్డు సదుపాయం కల్పించే విషయమై జిల్లా కలెక్టర్తో చర్చించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఓ ఎస్ డి నరేందర్ మాట్లాడుతూ పోలీస్ శాఖ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. గ్రామస్తులు పోలీసులతో సమన్వయం చేసుకుంటూ తమ సమస్యలను తెలియజేస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు.డీఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ,గ్రామాల్లో శాంతి భద్రతలను కాపాడటం అందరి బాధ్యత అని తెలిపారు. గ్రామస్తులు పోలీసులకు సహకరించి సమస్యలు ఉంటే వెంటనే తెలియజేయాలని సూచించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు.సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,గ్రామాల్లో నేరాలు, చెడు అలవాట్లు లేకుండా సమాజాన్ని మంచి దిశలో నడిపేందుకు పోలీస్ శాఖ కృషి చేస్తోందని తెలిపారు. గ్రామస్తులు చట్టాలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని సూచించారు.కరకగూడెం ఎస్సై పి.వి.ఎన్. రావు మాట్లాడుతూ, గ్రామాల్లో శాంతి భద్రతలు కాపాడేందుకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. అనంతరం యువకులతో కలిసి ఎస్పీ రోహిత్ రాజ్ సరదాగా వాలీబాల్ ఆడుతూ వారిని ప్రోత్సహించారు. మెగా మెడికల్ క్యాంప్‌లో గ్రామస్తులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవీందర్ రెడ్డి, సీఐ వెంకటేశ్వర్లు, కరకగూడెం ఎస్సై పి.వి.ఎన్. రావు, స్థానిక ప్రభుత్వ వైద్యుడు డాక్టర్ రవితేజ, మణుగూరు సూపరింటెండెంట్ సునీల్, ప్రైవేట్ వైద్యులు డాక్టర్ శశిధర్, డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ జయశ్రీ, డాక్టర్ ఉమాశంకర్, పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.....

# కొత్త కలెక్టరేట్ ను సుందరంగా తీర్చిదిద్దండి

**మిగిలిపోయిన పనులను సత్వరమే పూర్తి చేయండి..**

**అధికారులకు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశం..**

**కొత్త కలెక్టరేట్ పనుల పరిశీలన**

**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

మిగిలిపోయిన పనులను సత్వరమే పూర్తి చేసి కొత్త కలెక్టరేట్ ను సుందరంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కొత్త కలెక్టరేట్ ను సందర్శించి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పనులకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. పనుల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టరేట్ మ్యాపును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫినిషింగ్ పనులు మిగిలి ఉన్న పనులు సత్వరమే పూర్తి చేసి కలెక్టరేట్ ను అత్యద్భుతంగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రధాన గేటు నిర్మాణం ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు విద్యుత్ పనులు త్వరగా పూర్తిచేయాలన్నారు. ప్రతి అంతస్తులో ఎక్కడా ఎలాంటి పనులు పెండింగ్లో ఉంచవద్దన్నారు. వీటిపై ప్రత్యేక పర్యవేక్షణ జరిపి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి సరఫరా పైపులైను పనులు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. అన్ని పనులను సత్వరమే పూర్తి చేసి కలెక్టరేట్ ప్రారంభానికి సిద్ధం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు అధికారులు పనుల నిర్వహణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ ఆర్డీవో కే మహేశ్వర్ ఆర్ అండ్ బి ఈఈ నరసింహ చారి ఎలక్ట్రికల్ ఈ ఈ కమలేష్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వెలుగుమట్ల భూదాన్ భూముల్లో మౌళిక వసతుల పనులకు శ్రీకారం

**భూదాన్ ప్లాట్లలో విద్యుత్, త్రాగునీటి సరఫరా ఏర్పాట్లు**

**లబ్ధిదారులకు సౌకర్యవంతమైన నివాస వాతావరణం లక్ష్యం**

**మోడల్ కాలనీగా తీర్చిదిద్దే లక్ష్యంతో యుద్ధప్రాతిపదికన పనులు**

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 13**



ఖమ్మం నగరం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో లబ్ధిదారులకు కేటాయించిన ప్లాట్లలో మౌళిక వసతుల అభివృద్ధి పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ప్రభుత్వం గృహ స్థలాలు పొందిన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన సదుపాయాలను కల్పించే దిశగా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టింది.ఇందులో భాగంగా ప్లాట్లలో విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ లైన్ల ఏర్పాటుతో పాటు త్రాగునీటి సరఫరా కోసం పైపులైన్ పనులు ప్రారంభించారు. ఇంటింటికి నల్లా లు ఏర్పాటుచేసి, శుద్ధమైన త్రాగునీరు అందించనున్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఈ పనులను కొనసాగిస్తున్నారు.ఈ ప్రాంతంలో నివసించబోయే లబ్ధిదారులకు అవసరమైన అన్ని మౌళిక వసతులను దశలవారీగా అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో వెలుగుమట్ల భూదాన్ భూముల్లో అర్హులైన 311 మంది నిరుపేదలకు ఈనెల 11న రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి లు ఇళ్ళ స్థలాల పట్టాలతో పాటు, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు పత్రాలు లబ్ధిదారులకు అందజేశారు. ఈ నెల 12న 38 మంది లబ్ధిదారులు తమ ఇంటి నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేసుకోగా, మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని, వెలుగుమట్ల ఒక అందమైన కాలనీగా, రాష్ట్రంలోనే మోడల్ కాలనీగా అన్ని వసతులు ఏర్పాటు చేయనున్నట్లు, ఆ దిశగా పనులు వెంటనే ప్రారంభించనున్నట్లు హామీ ఇచ్చారు.మిగతా లబ్ధిదారులందరూ ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నారు. విద్యుత్, త్రాగునీటి, పిల్లల చదువులకు తెలంగాణ పబ్లిక్ స్కూల్, కమ్యూనిటీ హాల్, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాల వంటి మౌళిక సదుపాయాలను ప్రాధాన్యతగా కల్పించనున్నారు. పనులను పూర్తి నాణ్యతతో, త్వరితగతిన పూర్తిచేసేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారు.

# పలువురికి పదవులు నియామకం

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు

## శ్రీనివాస్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 13**

సత్తుపల్లి టౌన్ కి చెందిన అడ్వకేట్ నూతలకంటి మౌనిక కు మహిళా సంఘం సత్తుపల్లి మండల అధ్యక్షురాలు గా,ఫోర్త్ క్లాస్‌ఎంప్లాయిస్ యూనియన్ సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు గా కొనపాకాల శ్రీనివాస్ ను, ప్రైవేట్ టీచర్స్ యూనియన్ సత్తుపల్లి మండల అధ్యక్షుడు గా మారగాని రాంబాబు ను,జాతీయ బీసీ సంక్షేమ సంఘంజిల్లా కార్యదర్శి గా వెంకటేశ్వరరావు లను నియమిస్తూ ఆ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ నియామక పత్రాలను అందచేశారు. శుక్రవారం నాడు సత్తుపల్లి లోని వేంసూర్ రోడ్ లో గల నియోజకవర్గ సంఘ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం అనంతరం ఈ నియామక పత్రాలను అందజేశారు. జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్. మాట్లాడుతూ బీసీ లలో చైతన్యం పెరిగింది అని అన్ని కులాలు నుంచి పెద్ద సంఖ్యలో రాజ్యాధికార సాధన కోసంజరిగే ఉద్యమం లో భాగస్వాములు అవ్వటం కోసం జాతీయ బీసీ సంక్షేమ సంఘం లోకి పెద్ద సంఖ్యలో వస్తుండటమే దానికి నిదర్శనం అన్ని నారాయణవరపు శ్రీనివాస్ అన్నారు. ఇంకా అధిక సంఖ్యలో విద్యార్థి, యువత,ఉద్యోగ,మేధావులు రాబోతున్నారని, రానున్న రోజులలో జాతీయ బీసీ సంక్షేమ సంఘాన్ని ఖమ్మం జిల్లాలో లో రాజకీయ పార్టీలకు దిటైనా శక్తి గా మార్చాబోతునట్టు శ్రీనివాస్ తెలిపారు.అందరూ సంఘ బలోపేతానికి కష్టపడి పని చేయాలని తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ మా మీద నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతలను అప్పగించినందుకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు దూస్సా వెంకటేశ్వర్లు , ప్రముఖ దంత వైద్యులు నూతల కంటి పెద్ది రాజు, రజక సంఘం సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు విరివాడ నాగభూషణం,కళా మండలి జిల్లా అధ్యక్షులు పైయళ్ళ శ్రీనివాస్, యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కందుకూరు మరేశ్వరరావు,యువజన సంఘం సత్తుపల్లి నియోజకవర్గం అధ్యక్షులు కోమటి తిరుమల రావు,లతో పాట్టుగా వివిధ సంఘల నాయకులు,యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# వాహనాలు తనిఖీ చేసిన స్థానిక ట్రాఫిక్ సీఐ కృష్ణయ్య

**నేషనలిస్ట్ వాయిస్‌యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 13**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట మండల కేంద్రంలో శుక్రవారం యాదగిరిగుట్ట,రాయగిరి ప్రధాన రహదారిపై ట్రాఫిక్ సిఐ వై కృష్ణయ్య ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ వై.కృష్ణయ్య మాట్లాడుతూ,ప్రైవేట్ వాహనాలలో ఫైర్ సేఫ్టీ ఉండాలని అదేవిధంగా ప్రతి ఒక్కరికి లైసెన్సు,రోడ్ టాక్సీ, టూ వీలర్ వాహనదారులకు హెల్మెట్ ధరించాలని తెలిపారు.లేనిచో ఎవరైనా సరే చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని అన్నారు ప్రతి వాహనంలో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ తో పాటు వాహనానికి ఏదైనా సమస్య ఇబ్బంది తరితే దానికి సంబంధించిన పరికరాలు ప్రతి వాహనంలో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ టి దేవేందర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# పదవ తరగతి వార్షిక పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు సీఐ అశోక్ రెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 13, పినపాక ప్రతినిధి.**




పదవ తరగతి పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని సీఐ అశోక్ రెడ్డి తెలిపారు. అశ్వాపురం మండల పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల రక్షణ లో భాగంగా సెక్షన్ 163 దీఎన్ఎస్ (144 సెక్షన్) అమలు చేయనున్నట్లు తెలిపారు. రేపటి నుండి ఏప్రిల్ 16 నుండి 2026 వరకు ఉదయం 09:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు నిర్వహించ నున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని సీఐ తెలిపారు.1. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదు. 2. సభలు, సమావేశాలు, ర్యాలీ లు, ధర్నాలు నిషేధం.3. పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు తేది రేపటి నుండి ఏప్రిల్ 16 నుండి 2026 వరకు ప్రతిరోజూ ఉదయం 06:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు మూసివేయాలని సీఐ ఆదేశించారు. ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని సీఐ అశోక్ రెడ్డి హెచ్చరించారు.

# పదవతరగతి పరీక్షలకు పూర్తయిన ఏర్పాట్లు ఎంఈవో గంగుల నరేషం

**కోరుట్ల, నేషనలిస్ట్ వాయిస్**




పట్టణంలో శనివారం నుండి ప్రారంభమయ్యే ఎస్సెస్సీ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని మండల విద్యాశాఖ అధికారి గంగుల నరేషం తెలిపారు.పరీక్షలు సజావుగా, ప్రశాంతవాతావరణంలో నిర్వహించేందుకు, పట్టణంలోని ప్రతి పరీక్షా కేంద్రంలో ఫర్నిచర్, విద్యుత్, సీసీ కెమెరాలు, సీటింగ్ ప్లాన్ ప్రదర్శన, సరిపడ లైటింగ్, ఫ్యాన్లు,తాగునీటి సదుపాయాలు కల్పించామని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ప్రాథమిక సౌకర్యాలు సిద్ధం చేసినట్లు తెలిపారు.అలాగే పరీక్షల నిర్వహణలో పాల్గొనే చీఫ్ సూపరింటెండెంట్లు (జూ), డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు (ఐూ) మరియు ఇన్విజిలేటర్లు తమ విధులను కచ్చితంగా పాటిస్తూ సమయానికి హాజరై పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ప్రశ్నాపత్రాల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పరీక్షా నియమాలను కఠినంగా అమలు చేయాలని, మాల్ ప్రాక్టీసులను పూర్తిగా నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అలాగే విద్యార్థులు ఆన్లైన్ లో తీసుకువచ్చిన హాల్ టికెట్స్ అనుమతించాలని ఆదేశించారు.విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకుని హాల్ టికెట్ తప్పనిసరిగా తీసుకువచ్చి పరీక్షా నియమాలను పాటిస్తూ ప్రశాంతంగా పరీక్షలు రాయాలని మండల విద్యాశాఖ అధికారి కోరారు.

# పలు సమస్యలపై ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి వినతి పత్రం అందజేసిన ఆశా వర్కర్లు

**నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 13, పినపాక ప్రతినిధి.**

మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలు సమస్యల పరిష్కారం కోసం ఆశా వర్కర్లు పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆశా వర్కర్లు తమకు ఎదురవుతున్న వివిధ సమస్యలను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తారా, పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రమాదేవి, కరకగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పుణ్యవతి తదితర ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



# ఘనంగా కవయిత్రి మొల్ల 585వ జయంతి వేడుకలు

**నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 13, పినపాక ప్రతినిధి.**

అశ్వాపురం:16వ శతాబ్దానికి చెందిన ప్రముఖ తెలుగు రామాయణ కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ (మొల్ల )585వ జయంతి సందర్భంగా అశ్వాపురం మండల కేంద్రంలోని మల్లమ్మ సెంటర్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మల్లెల ఉషారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మొల్ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆమె మాట్లాడుతూ, తెలుగు సాహిత్యంలో మహిళల ప్రతిభను ప్రపంచానికి చాటిన మహోన్నత కవయిత్రి మొల్ల అని పేర్కొన్నారు.సాధారణ కుటుంబంలో జన్మించినప్పటికీ ఆమె రచించిన మొల్ల రామాయణం తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిందని తెలిపారు. మహిళలు కూడా విద్యా, సాహిత్య రంగాల్లో ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం పినపాక నియోజకవర్గ అధ్యక్షురాలు బొడ్డు పల్లవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా అధికారకంగా మొల్ల జయంతి ఉత్సవాలను నిర్వహించాలని తెలుగు పాఠ్యాంశాలలో మల్ల అద్భుత రచనలు చేర్చాలని,శాతవాహన చక్రపతి వారసులు అయినా మమ్మల్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఆర్థికంగా చేయూతనివ్వాలని అన్నారు. అనంతరం ఆరిఫా రోషిని వృద్ధాశ్రమంలో పాలు పండ్లు బ్రెడ్డు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా అధ్యక్షులు బాడిస శంకర్రావు, పినపాక నియోజకవర్గం అధ్యక్షురాలు పల్లవి, అశ్వాపురం మండల కుమ్మరి సంఘం ప్రెసిడెంట్ కొత్తపల్లి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి రాము, గంగాధర కృష్ణ, కోటేశ్వరరావు, రేణుక,నాగరాజు, సూర్యారావు, కుమ్మరి సంఘం నాయకులు, మహిళా సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





# 90% సబ్సిడీతో జిప్సం పంపిణీ ఏవో శ్రీనివాస్ రెడ్డి

**చిట్యాల మార్చి 13 నేషనలిస్ట్ వాయిస్‌న్యూస్**



చిట్యాల మండలంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 90% సబ్సిడీ తో జిప్సం పంపిణీ చేయనున్నట్టు మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు ఈ జిప్సం వలన నెల సారవంతం చేయడానికి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచటానికి నెల నిర్మాణాన్ని మెరుగు పరచడానికి నెలక్రమ క్షయాన్ని తగ్గించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు ఒక టన్ను ధర 5660 రూపాయలు ఉంటుందని దానిలో 90% ప్రభుత్వ సబ్సిడీ పోను 566 రూపాయలు చెల్లించి ఒక టన్ను విత్తనాలను రైతులు తీసుకోవాలని తెలిపారు కావున ఆసక్తి గల రైతులు గ్రూపుగా ఏర్పడి 25 టన్నులకి డబ్బులు చెల్లిస్తే ఆ గ్రామానికి సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు ఒక బస్తా 50 కేజీలు ఉంటుందని తెలిపారు

# విద్యార్థులే ఉపాధ్యాయులైనవేళ

**చిట్యాల మార్చు 13 నేషనలిస్ట్ వాయిస్‌న్యూస్**

చిట్యాల మండలంలోని తిరుమలాపూర్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు గా మారి పాఠాలు బోధించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే వారు ఎంచుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకుంటారని క్రమశిక్షణ బాధ్యత కలిగి ఉండాలని విద్యార్థులకు హిత బోధన చేశారు ప్రైవేట్ బడులకంటే ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందిస్తున్నామని దీటుగా విద్యను పిల్లలకు బోధిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు శిరీష, ఉప సర్పంచ్ నల్ల అశోక్ , ప్రముఖ రచయిత దాసారపు నరేష్, ఆవుల నాగరాజు, హెచ్ఎం గా విశ్వ శ్రీ, తెలుగు టీచర్ గా స్వేచ్ఛ శృతి, గణితం మాస్టర్ గా రుత్విక్, భువనేశ్వర్, పిల్లల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు




# అక్రమ ఇసుక రవాణా పై ఉక్కుపాదం - ట్రాక్టర్ పట్టివేత ఒకరిపై కేసు నమోదు ఎస్సై పోచంపల్లి సతీష్

**చిట్యాల మార్చి13 నేషనలిస్ట్ వాయిస్‌న్యూస్**

చిట్యాల మండలంలోని అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని సీజ్ చేసి ఒకరిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై పోచంపల్లి సతీష్ తెలిపారు జడల పేట మూలమలుపు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా కాల్వపల్లి నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా ట్రాక్టర్ ఆపి తనిఖీ చేయగా ఎలాంటి ప్రభుత్వ అనుమతి పత్రాలు లేవని తెలిపారు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ను స్వాధీనం చేసుకొని సీజ్ చేసి డ్రైవర్ ఇరవేణి సంతోష్ పై కేసు నమోదు చేసినట్టు ఎస్సై సతీష్ తెలిపారు మండలంలో ఎవరైనా ప్రభుత్వానికి చట్టానికి విరుద్ధంగా ఇసుక రవాణా చేసిన ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు మండలంలో ఎవరైనా చట్ట వ్యతిరేక పనులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు ఈ కార్యక్రమ కానిస్టేబుల్ సురేందర్ నాగరాజు రంజిత్ పాల్గొన్నారు.




# పది పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి మండల విద్యాశాఖ అధికారి కోడెపాక రఘుపతి

**చిట్యాల మార్చి 13 నేషనలిస్ట్ వాయిస్‌న్యూస్**



మండలంలో ఈనెల 14 నుంచి ప్రారంభం కానున్న పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి కోడెపాక రఘుపతి తెలిపారు. ఈ పరీక్షలకు మండల కేంద్రంలో 2పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా 278 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. 168 మంది బాలికలు, 110 మంది బాలురు పరీక్షలు రాస్తారన్నారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో రాయడానికి అన్ని రకాల చర్యలు, సదుపాయాలు కల్పించినట్లు పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లను మూసివేసేలా పోలీసులతో ఆదేశాలు ఇప్పించినట్లు తెలిపారు. ఆయా పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేశామని,ఇద్దరు చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారులు, 20 మంది ఇన్విజిలెటర్లను కేటాయించామన్నారు. పరీక్షలు రాసే విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకావద్దని, భయపడవద్దని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి ప్రశాంతంగా బయటకి రావాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి అన్ని వసతులు ఉండేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.



# అలా మొదలైంది మా ప్రేమ ప్రయాణం


## నయనికతో ప్రేమను పంచుకున్న అల్లు శిరీష్

టాలీవుడ్ యువ హీరో అల్లు శిరీష్ ఇటీవల పెళ్లి చేసుకుని కొత్త జీవితాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. మార్చి 6న హైదరాబాద్‌లో జరిగిన ఘనమైన వేడుకలో తన ప్రియురాలు నయనిక రెడ్డిని వివాహం చేసుకున్నారు. ఈ పెళ్లి వేడుకకు కుటుంబ సభ్యులు, సినీ ప్రముఖులు హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. పెళ్లి తర్వాత ఈ జంట తమ తమ పనుల్లో బిజీగా ఉన్నప్పటికీ, తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో అల్లు శిరీష్ తన లవ్ స్టోరీ, పెళ్లి నిర్ణయం, హనీమూన్ ప్లాన్స్ గురించి ఆసక్తికర విషయాలు వెల్లడించారు. అల్లు శిరీష్ తెలిపిన వివరాల ప్రకారం, నయనికను మొదటిసారి ఒక పార్టీలో కలిశానని చెప్పారు. ఆ పార్టీని హీరో నితిన్, ఆయన భార్య షాలిని కందుకూరి ఏర్పాటు చేశారు. అది హీరో వరుణ్ తేజ్, హీరోయిన్ లావణ్య త్రిపాఠి వివాహం సందర్భంగా జరిగిన పార్టీ అని ఆయన వివరించారు. నయనిక, శాలినికి బెస్ట్ ఫ్రెండ్ కావడంతో అక్కడే మొదటిసారి ఇద్దరం కలుసుకున్నామని చెప్పారు. ఆ పరిచయం క్రమంగా ప్రేమగా మారిందని శిరీష్ వెల్లడించారు. డేటింగ్ ప్రారంభించినప్పటి నుంచే ఇద్దరూ పెళ్లి గురించి మాట్లాడుకున్నామని అల్లు శిరీష్ తెలిపారు. భవిష్యత్తులో కుటుంబం ఏర్పాటు చేసుకోవాలని ఇద్దరికీ ఒకే అభిప్రాయం ఉందని చెప్పారు. తమకు పుట్టబోయే పిల్లలు ఇంట్లో తప్పకుండా తెలుగులో మాట్లాడాలని కూడా ఇద్దరూ నిర్ణయించుకున్నామని కూడా చెప్పారు. నయనికలో తనకు అత్యంత నచ్చిన విషయం ఆమె సెన్స్ ఆఫ్ హ్యూమర్ అని శిరీష్ చెప్పారు. ఆమె చాలా సూటిగా మాట్లాడుతుందని, ఏ విషయమైనా నేరుగా చెప్పేస్తుందని అన్నారు. ఏదైనా నచ్చకపోతే అదే విషయాన్ని స్పష్టంగా చెబుతుందని తెలిపారు. తన జీవితంలోని అన్ని విషయాలను ఆమెతో పంచుకుంటానని, తన సినిమాల గురించి కూడా నయనిక నిజాయితీగా అభిప్రాయం చెబుతుందని శిరీష్ వెల్లడించారు. ఒకసారి నయనికతో కలిసి కాఫీ షాప్‌కు వెళ్లిన విషయం బయటకు తెలిసి కుటుంబ సభ్యులకు కూడా సమాచారం వెళ్లిందని శిరీష్ చెప్పారు. స్నేహా రెడ్డి, నయనిక సోదరి నిహారిక మంచి స్నేహితులు కావడంతో వారి ప్రేమ గురించి కుటుంబంలో అందరికీ తెలిసిపోయిందని చెప్పారు. హనీమూన్ గురించి కూడా అల్లు శిరీష్ మాట్లాడారు. ప్రస్తుతం ఇద్దరూ తమ తమ పనుల్లో బిజీగా ఉన్నారని చెప్పారు. కొత్త అపార్ట్‌మెంట్‌ను రెడీ చేసుకుంటున్నామని, నయనిక కూడా తిరిగి తన పనితో బిజీ అయిందని చెప్పారు.



# అల్లు అర్జున్, అట్లీల ప్రాజెక్ట్‌పై కథనాలు ఆసక్తి రేకెత్తిస్తున్న తాజా వార్తలు

ప్రస్తుతం భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ఆసక్తిని రేకెత్తిస్తున్న ప్రాజెక్టులలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, ప్రముఖ దర్శకుడు అట్లీ కలయికలో రూపొందుతున్న సినిమా ఒకటి. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ ప్రాజెక్ట్‌ను కేవలం పాన్ ఇండియా స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ ప్రమాణాలతో గ్లోబల్ మార్కెట్‌ను లక్ష్యంగా చేసుకుని రూపొందిస్తున్నట్టు సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే జవాన్ చిత్రంతో భారీ విజయాన్ని అందుకున్న అట్లీ, ఈ కొత్త ప్రాజెక్ట్‌ను భారీ స్థాయిలో విడుదల చేయాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని సమాచారం. ఈ నేపథ్యంలో సినిమాకు సంబంధించి ఒక ఆసక్తికర వార్త ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. సినిమా గ్లింప్స్‌ను బాలీవుడ్ బాద్షా షారూఖ్ ఖాన్ చేతుల మీదుగా విడుదల చేయాలని చిత్ర బృందం ఆలోచిస్తున్నట్టు టాక్ వినిపిస్తోంది. ఒకవేళ ఇది నిజమైతే, అది సాధారణ ప్రమోషన్ మాత్రమే కాకుండా గ్లోబల్ మార్కెటింగ్ స్టాటజీగా మారే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అంటున్నారు.



# నాలుగేళ వివాహ బంధానికి చెల్లుచీటి

## ఆశను కోల్పోకుండా ముందుకు సాగాల్సిందే : హన్సిక

నటి హన్సిక తన భర్త నుంచి విడాకులు తీసుకుని,. నాలుగేళ్ల వివాహబంధానికి ముగింపు పలికారు విడాకుల అనంతరం ఆమె తాజాగా సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు. పంజాబీ పదం 'చార్దీ కలా..' అని రాశారు. ఎప్పుడూ ఉత్సాహంతో ముందుకుసాగాలని.. ప్రతికూల పరిస్థితుల్లోనూ ఆశను కోల్పోవద్దని దీని అర్థం. 2022 డిసెంబర్‌లో సోహైల్–హన్సిక వివాహం చేసుకున్నారు. వీరి వివాహాన్ని 'లవ్ షాదీ డ్రామా' అనే పేరుతో డాక్యుమెంటరీ సిరీస్‌గా కూడా విడుదల చేశారు. గతేడాది ఆగస్టులో ఆమె సోషల్ మీడియాలో పెళ్లి ఫొటోలు డిలీట్ చేయడంతో విడాకుల రూమర్స్ మొదలయ్యాయి. మార్చి 11న వీరికి కోర్టు విడాకులు మంజూరుచేసింది. టాలీవుడ్, కోలీవుడ్ ప్రేక్షకులను తన అందం, నటనతో అలరించిన ప్రముఖ నటి హన్సిక మోత్వాని వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వార్త నెట్టింట ఎంతగా వైరల్ అయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. సోహైల్ కతూరియాని ప్రేమించి పెళ్లి చేసుకున్న హన్సిక అతనికి విడాకులు ఇచ్చినట్టు జోరుగా ప్రచారం సాగింది. కొంతకాలంగా ఈ జంట మధ్య విభేదాలు ఉన్నాయని ప్రచారం జరుగుతుండగా, ముంబైలోని బాంద్రా కోర్టు వీరి విడాకులను ఖరారు చేసిందని కొన్ని మీడియా వర్గాల్లో వార్తలు వెలువడ్డాయి. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన మాత్రం వెలువడలేదు. అయితే తాజాగా హన్సిక తన సోషల్ మీడియాలో ఓ ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టింది. చర్ది కాలా ఆల్వేస్ అనే పంజాబీ కొటేషన్ షేర్ చేయగా, దాని అర్థం ఏంటంటే.. ఎలాంటి కష్టాలలో ఉన్నా కూడా పాజిటివ్‌గా, ధైర్యంగా ఉండాలని దీని అర్థం.అంటే తన జీవితంలో మరో కొత్త అధ్యాయం ప్రారంభించడానికి తాను సిద్ధంగా ఉన్నానని హన్సిక ఇన్‌డైరెక్ట్ కామెంట్ పెట్టి ఉంటుందని నెటిజన్స్ భావిస్తున్నారు. ఇక హన్సిక మోత్వానీ, వ్యాపారవేత్త సోహైల్ కతూరియా 2022 డిసెంబర్ 4న రాజస్థాన్‌లోని జైపూర్‌లో అట్టహాసంగా జరగగా, ఈ పెళ్లి వేడుక ఎంతో గ్రాండ్‌గా జరిగి అప్పట్లో సోషల్ మీడియాలో కూడా పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. పెళ్లి తర్వాత కొంతకాలం వరకు ఈ జంట సంతోషంగా జీవిస్తున్నట్లు కనిపించింది. అయితే పెళ్లి అనంతరం కొన్ని నెలలకే వీరిద్దరి మధ్య విభేదాలు మొదలయ్యాయని సినీ వర్గాల్లో ప్రచారం జరిగింది. గత కొంతకాలంగా హన్సిక తన భర్తకు దూరంగా ఉంటూ తల్లితో కలిసి నివసిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. అదే సమయంలో హన్సిక తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా నుంచి భర్తతో కలిసి ఉన్న పెళ్లి ఫోటోలను తొలగించడం కూడా ఈ పుకార్లకు మరింత బలం చేకూర్చింది.



# డాల్బీ సినిమాస్ ఫార్మేట్‌లో పెద్ది విడుదల

తెలుగులో అగ్ర తారల సినిమాలు అత్యాధునిక సాంకేతిక హంగులతో రూపొందుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదలవుతుండడంతో అందుకు తగ్గ ప్రమాణాలు తమ సినిమాల్లో కనిపించేలా జాగ్రత్తలు తీసుకొంటున్నాయి నిర్మాణ సంస్థలు. రామ్‌చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'పెద్ది' చిత్రాన్నీ డాల్బీ సినిమాస్ ఫార్మేట్‌లో విడుదల చేయనున్నట్టు సినీ వర్గాలు ప్రకటించాయి. ప్రత్యేకమైన కథా నేపథ్యం, భారీస్థాయి యాక్షన్ అంశాలు, భావోద్వేగాల మేళవింపుగా రూపొందుతున్న ఈ సినిమా డాల్బీ ఫార్మేట్‌లో ప్రేక్షకులకు మరింత ఘనమైన, ప్రత్యేకమైన అనుభూతిని పంచుతుందని సినీ వర్గాలు చెప్పాయి. ఈ ఏడాది భారీస్థాయి అంచనాల మధ్య రూపొందుతున్న సినిమాల్లో 'పెద్ది' ఒకటి. ఏప్రిల్ 30న విడుదల కానుంది. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రంలో రామ్‌చరణ్ సరసన జాన్వీ కపూర్ నటిస్తున్నారు. బుచ్చిబాబు సానా దర్శకుడు. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సమర్పిస్తున్నాయి. శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు, బోమన్ ఇరానీ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ స్వరాలు సమకూరుస్తున్నారు.

# ఓటిటిలోకి రవితేజ భర్త మహాశయుకలు విజ్ఞప్తి మాస్ కాదాస్ ఫంకీ







మాస్ మహారాజా రవితేజ హీరోగా తెరకెక్కిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'భర్త మహాశయులకు' చివరకు ఓటిటిలోకి వచ్చేసింది. దర్శకుడు కిషోర్ తిరుమల రూపొందించిన ఈ సినిమాలో హీరోయిన్లుగా ఆషిక రంగనాథ్, డింపుల్ హయతి నటించారు. ఈ చిత్రం ఈ ఏడాది సంక్రాంతి కానుకగా థియేటర్లలో విడుదలై మంచి స్పందనను అందుకుంది. సంక్రాంతి సందర్భంగా విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద డీసెంట్ కలెక్షన్స్ సాధించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా రవితేజ స్టైల్ మాస్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు ఫ్యామిలీ ఎలిమెంట్స్ కూడా ఉండటంతో ప్రేక్షకులు సినిమాను బాగా ఆదరించారు. మాస్ మహారాజా గత కొన్ని సినిమాలతో పోలిస్తే ఈ సినిమా థియేటర్లలో మంచి రన్‌ను నమోదు చేసింది. అయితే థియేటర్లలో విడుదలైన తర్వాత ఈ సినిమా ఓటీటీలోకి రావడానికి కొంత సమయం పట్టింది. ఇతర సినిమాలు తక్కువ సమయంలోనే ఓటిటిలోకి వస్తున్న నేపథ్యంలో 'భర్త మహాశయులకు' మాత్రం ఆలస్యంగా డిజిటల్ స్ట్రీమింగ్‌కు వచ్చింది. ఇక తాజాగా ఈ సినిమా ఓటిటి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ఈ చిత్రానికి సంబంధించిన డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటిటి ప్లాట్‌ఫార్మ్ జిఇఇ5 సొంతం చేసుకుంది. ఈ చిత్రాన్ని తెలుగు మాత్రమే కాకుండా తమిళ్, కన్నడ, మలయాళ భాషల్లో కూడా ప్రేక్షకులకు అందుబాటులో ఉంచారు. మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరోగా కయాదు లోహర్ హీరోయిన్ గా దర్శకుడు అనుదీప్ కే వి తెరకెక్కించిన ఫన్ డ్రామా చిత్రమే 'ఫంకీ' థియేటర్స్ లో ఒక డిజప్పాయింట్ చేయగా, ఈ మూవీ ఓటీటీలో ఈ సినిమా స్ట్రీమింగ్ కి వచ్చేసింది. ఈ చిత్రాన్ని పాపులర్ సంస్థ నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఇందులో ఈ సినిమా నేటి నుంచి అందుబాటులోకి వచ్చింది. అనుదీప్ గత సినిమా ప్రిన్స్ కూడా థియేటర్స్ తర్వాత ఓటీటీ లోకి వచ్చాక ఓ వర్గం ఆడియెన్స్ ని ఫ్యాన్స్ చేసుకుంది. మరి అలానే ఫంకీ కి కూడా జరుగుతుందా లేదా అనేది వేచి చూడాలి.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656